నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ శనివారం 20-5-2023 RNI No.52865/93·Postal No.HQ/SD/258/2021-2023 సంపుటి :29 సంచిక: 217 పేజీలు:6 వెల: రూ.1/-

నకిలీ విత్తనాలు, మద్యం స్మగ్లింగ్‌పై ఉక్కుపాదం మోపాలి : మంత్రి మహముద్ అలీ

హైదరాబాద్, మే19: రాష్ట్రంలో నకిలీ విత్తనాలు, మద్యం స్మగ్లింగ్ ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర హోంమంత్రి మహముద్ అలీ పోలీసులను ఆదేశించారు. నకిలీ విత్తనాలను, మద్యం స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై హోం మంత్రి మహముద్ అలీ, డీజీపీ అంజనీ కుమార్, అడిషనల్ డీజీ కలిసి ఐజీలు, సీపీలు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ, ఎక్సైజ్ శాఖల అధికారులు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి మహముద్ అలీ మాట్లాడుతూ.. నకిలీ విత్తనాలు, మద్యం స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు కీలక సూచనలు చేశారు. పోలీసులు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. మద్యం స్మగ్లింగ్ చేసే వారిని గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

రాష్ట్రంలో ఒక్క రైతు కూడా నష్టపోకుండా నకిలీ విత్తనాల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించాలని కేబినెట్ నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందుకోసం క్యాబినెట్ సమావేశంలో ప్రత్యేకంగా డీజీపీని భాగస్వామిని చేసి చర్చించింది. కల్తీకి పాల్పడేవారు ఎంతటివారైనా ఉపేక్షించవద్దని, పీడీ యాక్ట్ పెట్టి అరెస్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేసింది. కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, విజిలెన్స్ అధికారులు, పోలీసులు బృందాలుగా ఏర్పడి ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలని క్యాబినెట్ సూచించింది. సీఎస్, డీజీపీ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి, పర్యవేక్షించాలని ఆదేశించింది. ఈ అంశంపైనా సబ్ కమిటీ పనిచేయనున్నది.

రాబోయే రెండు రోజులలో తెలుగు రాష్ట్రాలలో వర్షాలు..

హైదరాబాద్, మే19: తెలంగాణలో గత వారం రోజులుగా ఎండలు మండిపోతున్నాయి.. కొన్ని ప్రాంతాలలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి..

ఈ ఎండలతో సతమతమవుతున్న ప్రజలకు వాతావరణ శాఖ చల్లని వార్త చెప్పింది. తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో రాబోయే రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. తూర్పు మధ్యప్రదేశ్ నుంచి విదర్భంగా మీదుగా తెలంగాణ వరకు ఉపరితల ద్రోణఇ ఆవరించి ఉందని పేర్కొంది. దీని ఫలితంగా దక్షిణ తెలంగాణలో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తారు వానలు పడే ఛాన్స్ ఉందని ప్రకటించింది.

కొన్ని చోట్ల ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. అలాగే రాష్ట్రంలో సాధారణ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది

అలాగే ఆంధ్రప్రదేశ్ లో కూడా వర్షాలు పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ శాఖ తెలిపింది. బంగాళాఖాతం నుంచి తేమ గాలులు రాయలసీమ, కోస్తా జిల్లాల్లోకి వీస్తున్నాయని పేర్కొంది. ఈ ప్రభావంతో రెండు రోజుల పాటూ వర్షాలు కురుస్తాయని చెప్పింది.

కోస్తాలోని జిల్లాలతో పాటూ రాయలసీమలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వానలు పడే అవకాశం ఉందని తెలిపింది.

పుస్తకావిష్కరణ సభ



సమయం
తేది : 21-05-23 ఆదివారం,
సా॥5.30 ని॥లకు
వేదిక
సుందరయ్య విజ్ఞాన కేంద్రం
బాగ్‌లింగంపల్లి - హైదరాబాద్

ఆహ్వానం
స్కైబాబ
ప్రముఖ రచయిత

అధ్యక్షత : ప్రొ॥ ఘంటా చక్రపాణి
TSPSC మాజీ ఛైర్మన్

ఆవిష్కర్త : ప్రొ॥ సుంకిరెడ్డి నారాయణరెడ్డి
ప్రముఖ రచయిత

ముఖ్య అతిథి
జి.లక్ష్మీనరసయ్య
ప్రముఖ విమర్శకులు

అతిథులు
జూపాక సుభద్ర ప్రముఖ రచయిత్రి
సామిడి జగన్‌రెడ్డి ప్రముఖ రచయిత
డా. సుదర్శన్ బాలబోయిన అసిస్టెంట్ ప్రొఫెసర్

నిర్వహణ : హర్యాలీ ముస్లిం రచయితల వేదిక

నేటి కందం- నేటికి అందం

కం॥ క్రొంకని సూర్యుని మాదిరి
పైంకక సరళులను బుగుల సంనిలింపన
ప్రంకడు "ఆంటాన్ జాన్సు"కు
పంపెబగు ఋతువలయ "తేనెటీగల" వేళన్ !!

(మే 20 ప్రపంచ తేనెటీగల దినోత్సవం..)
World Bee Day
తేనెటీదల పెంపకంలో ఆద్యుడు "ఆంటోన్‌జాన్సు" జననం)

-రాధశ్రీ
సెల్:9494481210

మార్పు మహారాష్ట్ర నుంచే ప్రారంభిద్దాం.. కలిసి రండి.. కేసీఆర్

నాందేడ్, మే19:మార్పు మహారాష్ట్ర నుంచే ప్రారంభిద్దాం.. కలిసి రండి..అని దేశంలో రైతాంగం బాగుపడే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఆగదని ఆ పార్టీ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు అన్నారు. మహారాష్ట్రలోని నాందేడ్‌లో బీఆర్ఎస్ పార్టీ శిక్షణ శిబిరాన్ని సీఎం కేసీఆర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగిస్తూ.. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా దేశంలో సమస్యలు పరిష్కారం కాలేవని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నదేశాలైన సింగపూర్, మలేషియా గొప్పగా అభివృద్ధి చెందాయని మెచ్చుకున్నారు.

మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఒక ప్రత్యేక అనుబంధం ఉందని సీఎం కేసీఆర్ చెప్పారు. రెండు రాష్ట్రాలు వేల కిలోమీటర్ల మేర సరిహద్దును పంచుకుం టున్నాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనతికాలంలోనే అనేక సమస్యలను పరిష్కరించుకున్నామని, కృష్ణా, గోదావరి నదులు పుట్టిన మహారాష్ట్రలో నీటి కొరత ఎందుకని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఇంటింటికి పుష్కలంగా తాగునీరు అందిస్తున్నామని, మహారాష్ట్రలో పలుచోట్ల వారానికి ఒకసారి మాత్రమే తాగునీరు వచ్చే దుస్థితి ఉందని సీఎం గుర్తుచేశారు. కరువుతో అల్లాడిన తెలంగాణ నేడు దేశంలో అత్యధిక ధాన్యం పండిస్తున్నదని, రైతుబంధు సాయం నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుందని చెప్పారు.

దశాబ్దాలపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశానికి చేసిందేమీ లేదని ముఖ్యమంత్రి కేసీఆర్ విమర్శించారు. తెలంగాణలో సాధ్యమైన అభివృద్ధి ఇతర రాష్ట్రాల్లో ఎందుకు కావడం లేదని ప్రశ్నించారు. దేశంలో రైతులు ఎప్పుడూ పోరాటం చేయాల్సిన దుస్థితి ఎందుకని నిలదీశారు. దేశమంతటా ఒక మార్పు తేవాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. దేశ రైతాంగం బాగుపడే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని చెప్పారు. దేశంలో పుష్కలంగా నీటి వనరులు ఉన్నా వాడుకోలేక వృథా చేస్తున్నామని సీఎం తెలిపారు. దేశంలో ఏటా 1.40 లక్షల టీఎంసీల వర్షం పడుతుంటే మనం కేవలం 20 వేల టీఎంసీల నీటిని మాత్రమే వాడుకోగలుగుతున్నామని అన్నారు.

ఇదీ దేశాన్ని ఇన్నాళ్లు పాలించిన వారి పనితీరు అని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. రైతులు ఎల్లకాలం పోరాటాలు చేస్తూ బలికావాల్సిందేనా అని ప్రశ్నించారు. ఇంత పెద్ద దేశంలో నాలుగైదు భారీ ప్రాజెక్టులు ఎందుకు కట్టకూడదని ప్రశ్నలేవనెత్తారు. ప్రస్తుతం దేశంలోని ప్రజలంతా తెలంగాణ మాడల్ కావాలని కోరుకుంటున్నారని అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిందని, విద్వేష రాజకీయాలు చేసిన బీజేపీ ఘోర పరాజయాన్ని మూటగట్టుకుందని చెప్పారు. కర్ణాటక ఫలితాల తర్వాత కొందరు ఏదేదో మాట్లాడుతున్నారని, వారి కలలు కల్లలే అవుతాయని అన్నారు.

శిక్షణ శిబిరం ద్వారా పలువురు ఇతర పార్టీల ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. కడదాకా నిలబడి పోరాడే సత్తా ఉన్నవాళ్లు మాత్రమే బీఆర్ఎస్ పార్టీలో చేరాలన్నారు. పార్టీలో చేరేవాళ్లకు ప్రజల కోసం ఎంతవరకైనా పోరాడే తెగువ ఉండాలని, నిత్యం ప్రజలతో మమేకమై వారిని చైతన్యపర్చాలని సూచించారు. ఒకసారి అడుగు ముందుకు వేస్తే వెనుకడుగు వేసేది లేదని చెప్పారు. మన లక్ష్యం గొప్పదని, త్వరలోనే పార్టీ కమిటీలు నియమించుకుందామని అన్నారు. అదేవిధంగా శిబిరంలో జరిగే శిక్షణ తరగతుల సమాచారాన్ని డిజిటల్ రూపంలో అందిస్తామని, అందరూ వాటిని సమగ్రంగా తెలుసుకోవాలని సీఎం కోరారు.

కరీంనగర్‌లో ఈసీఎల్ఏటీ హెల్త్‌కేర్ సెంటర్: మంత్రి కేటీఆర్

హైదరాబాద్, మే19:హెల్త్‌కేర్‌లో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న 3ఎం హెల్త్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్(హెచ్ఐఎస్), ఈసీఎల్ఏటీ హెల్త్ సొలూషన్స్ సంయుక్తంగా తెలంగాణలోని కరీంనగర్‌లో కొత్త సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నాయి. అమెరికా పర్యటనలో భాగంగా వాషింగ్టన్ డీసీలో జరిగిన సమావేశంలో 3ఎం, ఈసీఎల్ఏటీ అధికారులతో మంత్రి కేటీ ఆర్ భేటీ అయ్యారు. ఈ నేపథ్యంలో తెలంగాణ సర్కార్‌తో ఆ సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. కరీంనగర్ కేంద్రంలో ఆ సెంటర్ మెడికల్ కోడింగ్, క్లినికల్ డాక్యుమెంటేషన్ సేవల్ని అందించనున్నది.

కరీంనగర్‌లో ఏర్పాటు చేయనున్న ఈసీఎల్ఏటీ ఆపరేషన్స్ సెంటర్‌లో వంద మందికి ఉద్యోగం కల్పించనున్నారు. ఆ తర్వాత ఆ సెంటర్‌లో ఉద్యోగుల సంఖ్యను 200కు పెంచనున్నట్లు పేర్కొన్నారు. ఈసీఎల్ఏటీ హెల్త్‌కేర్‌ను ప్రమోట్ చేయనున్నట్లు ఆయన చెప్పారు. గురించి మంత్రి కేటీఆర్ తన ట్విట్టర్‌లో వెల్లడించారు.

దాదాపు 40 ఏళ్ల నుంచి 3ఎం హెచ్ఐఎస్ హెల్త్‌కేర్ రంగంలో సేవలు అందిస్తోంది. ఆ సంస్థ అత్యాధునిక హెల్త్‌కేర్ వ్యవస్థను డెవలప్ చేసింది. దాదాపు 18 దేశాల్లో ఆ సంస్థ సేవలు అందుబాటులో ఉన్నాయి. తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా ఆ సంస్థ సేవలు అందిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం, 3ఎంతో పాటు ఈసీఎల్ఏటీ మధ్య సహకారం గురించి సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

కరీంనగర్ సెంటర్ ద్వారా మెడికల్ కోడింగ్, సంబంధిత టెక్నాలజీ సేవల గురించి పనిచేయనున్నట్లు ఈసీఎల్ఏటీ హెల్త్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు, గ్రూపు సీఈవో కార్తీక్ తెలిపారు. 3ఎంతో భాగస్వామ్యం ఏర్పడడం సంతోషకరమని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వ విజన్ తమను ఆకర్షిస్తున్నట్లు 3ఎం హెచ్ఐఎస్ ఎండీ సందీప్ వాద్వా తెలిపారు. ఈ ఒప్పందంతో తెలంగాణలో లైఫ్‌సైన్సెస్, హెల్త్‌కేర్‌ను ప్రమోట్ చేయనున్నట్లు ఆయన చెప్పారు.

పేదలకు అందుబాటులో బస్తీ దవాఖానాలు : మంత్రి తలసాని

హైదరాబాద్, మే19: పేదలకు వైద్యం అందుబాటులో ఉంచేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేశారని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం అంబర్ పేట నియోజకవర్గ పరిధిలోని గోల్నాక డివిజన్ సుందర్ నగర్ బస్తీలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తో కలిసి ప్రారంభించారు.

మంత్రి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో వైద్యం ఎంతో ఖరీదైందని, పేదలు అధికంగా నివసించే బస్తీలలోనే బస్తీ దవఖానలను ఏర్పాటు చేస్తుందని వివరించారు. జీహెచ్ఎంసీ పరిధిలో 350 బస్తీ దవాఖాన ల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్ జిల్లాకు నూతనంగా 14 బస్తీ దవాఖాన లు మంజూరైనట్లు వెల్లడించారు. బస్తీ దవాఖానా లలోనే అన్ని రకాల వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉండటం వలన ప్రధాన ప్రభుత్వ హాస్పిటల్స్ కు వెళ్లే వారి సంఖ్య గణనీయంగా తగ్గిందని పేర్కొన్నారు.

తెలంగాణ ఏర్పడిన తర్వాత వేలాది కోట్ల రూపాయలతో ప్రభుత్వ హాస్పిటల్స్ ను కార్పొరేట్ హాస్పిటల్స్ కు దీటుగా అభివృద్ధి చేసిందని స్పష్టం చేశారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా హరీష్ రావు బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రుల్లో సీటీ స్కాన్,ఎంఆర్ఐ, క్యాత్ ల్యాబ్ వంటి అత్యాధునిక పరికరాలను సమకూర్చిందని తెలిపారు. నిమ్స్ ఆసుపత్రుల్లో 2 వేల పడకల హాస్పిటల్ గా అభివృద్ధి చేసే పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు.

ఎల్బీనగర్ కొని కొత్తపేట, ఎర్రగడ్డ, అల్వాల్ తదితర ప్రాంతాలలో ప్రభుత్వం మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను నిర్మిస్తుందని వివరించారు. ప్రభుత్వం తీసుకుంటున్న అనేక చర్యలతో రానున్న రోజులలో హైదరాబాద్ మెడికల్ హబ్ గా అభివృద్ధి చెందబోతుందని చెప్పారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానలో మంత్రి బీపీ చెక్ చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకట్, కార్పొరేటర్ లావణ్య, డాక్టర్ దీప్తి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలపై మంత్రి హరీశ్‌రావు సమీక్ష

హైదరాబాద్, మే19: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి హరీశ్ రావు సమీక్షించారు. ఈ సమావేశానికి సీఎస్ శాంతి కుమారి, మంత్రులు సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావు, నిరంజన్ రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఇంద్రకరణ్ రెడ్డి, అజయ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, అన్ని శాఖల సెక్రెటరీలు, డీజీపీ అంజనీ కుమార్ తదితరులు హాజరయ్యారు.

రాష్ట్రం ఏర్పడి పదేండ్లవుతున్న సందర్భంగా జూన్ 2వ తేదీ నుంచి 21 రోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా దశాబ్ది ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించాలని నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయించిన సంగతి తెలిసిందే. అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో సంబురాలు జరపనున్నది. దీంతోపాటు గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలను వచ్చే నెల 2న సచివాలయంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభిస్తారు. అదే సమయంలో మంత్రులు వారివారి జిల్లాల్లో ఉత్సవాలను ప్రారంభిస్తారు. నియోజకవర్గాల్లో మంత్రుల పర్యవేక్షణలో ఎమ్మెల్యేల నేతృత్వంలో ఉత్సవాలు జరుగుతాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన ప్రగతి నివేదనతోపాటు తెలంగాణకే ప్రత్యేకమైన సాంస్కృతిక కార్యక్రమాలతో రాష్ట్ర నలుమూలలు హోరెత్తనున్నాయి.

దశాబ్ది ఉత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలి : మంత్రి ఎర్రబెల్లి

హైదరాబాద్, మే19: రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలను కనీవినీ ఎరుగని రీతిలో ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశించారు. ముఖ్యంగా పల్లెల్లో పండుగ వాతావరణంలో జరిపి శాఖల ఉన్నతిని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణపై శుక్రవారం బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మరిచిపోలేని విధంగా పల్లెల్లోకార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. జూన్ 2వ తేదీ నుంచి 23వ తేదీ వరకు రోజుకో కార్యక్రమం చొప్పున 21 రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు.

పల్లె ప్రగతిపై గ్రామ సభలు నిర్వహించి ప్రభుత్వం గ్రామంలో చేపట్టిన అభివృద్ధిని వివరించాలని పేర్కొన్నారు. పదేండ్లలో తెలంగాణ సాధించిన అభివృద్ధి విజయాలను ప్రజలకు తెలిసేలా ప్రదర్శనలు జరగాలని తెలిపారు. ప్రతి ఇంటి ముందు రంగవల్లులకు మహిళలను సిద్ధం చేయాలని సూచించారు. గ్రామాల్లో మహిళా సంఘాల ఉత్పత్తులను ప్రదర్శనలో ఉంచాలని అన్నారు. మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో అభివృద్ధి చెందుతున్న తీరును వివరించాలి.

గ్రామాల్లో కల్పించిన మౌలిక సదుపాయాలను వివరించాలి

నర్సరీలు, డంపింగ్ యార్డులు, కల్లాలు, రైతు వేదికలు, స్మశాన వాటికలు, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాల ఏర్పాటు గురించి వివరిస్తూ గ్రామాల్లో దండోరాలు వేసి, ఉత్సవాలను నిర్వహించాలని చెప్పారు. ర్యాలీలు, మానవహారాలు నిర్వహించాలన్నారు. తెలంగాణకు ముందు, తర్వాత జరిగిన అభివృద్ధిపై డాక్యుమెంటరీలు రూపొందించాలని, నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

శాఖల పరిధిలో ఉత్తమ సేవలందిస్తున్న వారిని గుర్తించి వారిని సన్మానించాలన్నారు. గ్రామాల్లోని ప్రజాప్రతినిధులందరినీ భాగస్వాములను చేయాలని మంత్రి దయాకర్ కోరారు. ఈ సమీక్షలో స్పెషల్ కమిషనర్ ప్రసాద్, డిప్యూటీ కమిషనర్లు జాన్ వెస్లీ, రామారావు, రవీందర్, మిషన్ భగీరథ ఇఎన్‌సీ కృపాకర్ రెడ్డి, సెర్ప్ డైరెక్టర్లు రజిత, తదితరులు పాల్గొన్నారు.

వరదలతో అతలాకుతలమవుతున్న ఇటలీ.. 13 మంది మృతి

న్యూఢిల్లీ, మే19: ఉత్తర ఇటలీని వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేనివిధంగా వర్షాలు కురుస్తుండటంతో అనేక ప్రాంతాలు వరద నీటిలో చిక్కుకుపోయాయి. కుండపోతగా కురుస్తున్న భారీ వర్షాలకు ఉత్తర ఇటలీలో నదులు పొంగిపొర్లుతుండటంతో పట్టణాల్లోకి వరద నీరు వచ్చి చేరింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వరదల కారణంగా ఇప్పటి వరకు అక్కడ 13 మంది ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. కేవలం 36 గంటల్లో కొన్ని ప్రాంతాల్లో వార్షిక వర్షపాతంలో సగం వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

వరదల కారణంగా భారీగా ఆస్తి నష్టం వాటిల్లినట్లు ఎమిలియ-రొమగ ప్రాంత అధ్యక్షుడు స్టెఫానో బోనాసిని తెలిపారు. ఈ వరదలు ముఖ్యంగా వ్యవసాయాన్ని దెబ్బతీసినట్లు చెప్పారు. 'ఇలాంటి పరిస్థితిని ఇంతకు ముందెన్నడూ చూడలేదు. గతంలో ఎప్పుడూ లేని విధంగా అసాధారణ స్థాయిలో వర్షాలు కురిశాయి. అందుకే విపత్కర పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నాం' అని అన్నారు.

మీడియా నివేదికల ప్రకారం.. ఈ వరదలకు సుమారు 5 వేల ఎకరాలకుపైగా పంట పొలాలు నీట మునిగాయి. కుండపోతగా కురుస్తున్న వర్షాలకు ఎమిలియ రొమగ ప్రాంతంలో 300 పైగా కొండ చరియలు విరిగిపడ్డాయి. సుమారు 23 నదులు పొంగిపొర్లుతున్నాయి. వరదల కారణంగా దాదాపుగా 400 రోడ్లు దెబ్బతిన్నాయి. సుమారు 10వేల మంది ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. మరోవైపు వరదల కారణంగా పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అధికారులు పాక్షికంగా విద్యుత్‌ను పునరుద్ధరించినప్పటికీ.. సుమారు 27,000 మంది ప్రజలు ఇంకా అంధకారంలోనే ఉన్నారు.

జ్ఞానవాపి మసీదు'శివలింగం' కార్బన్ డేటింగ్ ఆదేశాలను నిలిపేసిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ మే 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్),: ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో 'శివలింగం' వయసును శాస్త్రీయంగా నిర్ణయించాలని, కార్బన్ డేటింగ్ వంటి ఆధునిక టెక్నాలజీని ఉపయోగించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు శుక్రవారం నిలిపేసింది. గత ఏడాది నిర్వహించిన వీడియోగ్రాఫిక్ సర్వేలో ఈ 'శివలింగం' కనిపించిన సంగతి తెలిసిందే. అయితే ఇది ఫౌంటెన్ అని ముస్లిం పక్షం వాదిస్తోంది.జ్ఞానవాపి మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. 'శివలింగం' వయసును నిర్ధరించేందుకు కార్బన్ డేటింగ్ నిర్వహించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల పర్యవసానాలనుబట్టి చూసినపుడు, దీనిపై మరింత లోతుగా పరిశీలించవలసిన అవసరం ఉందని తెలిపింది. హైకోర్టు ఆదేశాలు తదుపరి విచారణ తేదీ వరకు నిలిపివేస్తున్నట్లు తెలిపింది.వారణాసిలోని కాశీ విశ్వనాథుని దేవాలయం పక్కనే జ్ఞానవాపి మసీదు ఉంది.

ఆహార వ్యవస్థ మద్దత్తులో తూనికలు, కొలతలు..!

(20 మే 'ప్రపంచ కొలతలశాస్త్ర దినం' సందర్భంగా)

బరువు చూడాలన్నా, ఎత్తు కొలవాలన్నా, బిల్లు కట్టాలన్నా, డబ్బు లెక్కించాలన్నా, కరోనా పరీక్ష చేయించాలన్నా, కూరగాయలు కొనాలన్నా, నూనె తీసుకోవాలన్నా, బిపి/పల్స్/ఉష్ణోగ్రత /మధుమేహ వివరాలు తెలుసుకోవాలన్నా, ఫలసాయం అమ్మాలన్నా, కిరాణ సరుకులు/చెప్పులు/బట్టలు కొనాలన్నా, పెట్రోల్ నింపుకోవాలన్నా, గ్యాస్ కొనాలన్నా, ఒకటేమిటి ఏ కార్యం చేసినా, ఏది కొన్నా, ఏది అమ్మినా కొలతలు లేకుండా ఏ పని చేయడం సాధ్యపడదు. ఇలాంటి కొలతల ప్రాధాన్యతను గుర్తించిన 17 దేశాల అంతర్జాతీయ సమాజం 20 మే 1875న 'మీటర్ సదస్సు'ను నిర్వహించడం జరిగింది. ఘన, ద్రవ, వాయు పరిమాణాలను నిర్ణయించడానికి కొలతలు వినియోగించబడుతాయి. వైజ్ఞానిక సాంఘిక శాస్త్ర విభాగాలన్నీ కొలతల మీదనే ఆధారపడి ఉంటాయి. పారిశ్రామిక, పరిశోధనలు, ఆర్థిక లావాదేవీలు, కాలుష్య అంచనాలు, ఔషధ డోసులు, ఆవిష్కరణలు, అంతర్జాతీయ వాణిజ్య, వ్యాపారాల్లో ప్రపంచ దేశాలన్నీ ఏకరూప యూనిట్లపై ఏకాభిప్రాయానికి రావాలని ఈ సదస్సులో తీసుకున్న తీర్మాణం నేటికీ సముచితంగా, అనుసరణీయంగా ఉన్నది. ఈ సదస్సు తీర్మానానికి గుర్తుగా ప్రతి ఏటా 20 మే రోజున 'ప్రపంచ కొలతలశాస్త్ర దినం (వరల్డ్ మెట్రాలజీ డే)' నిర్వహించుట జరుగుతోంది.

ఆహార వ్యవస్థ మద్దత్తులో తూనికలు, కొలతలు:

ఈ ఏడాది ప్రపంచ కొలతల దినం – 2023 నినాదంగా 'ప్రపంచ ఆహార వ్యవస్థ మద్దత్తులో తూనికలు, కొలతలు (మెజర్‌మెంట్స్ సపోర్టింగ్ గ్లోబల్ ఫుడ్ సిస్టమ్)' అనే అంశాన్ని తీసుకోవడము జరిగింది. ఆరోగ్య పరిరక్షణ ప్రక్రియల్లో కొలతల ప్రాధాన్యత అనంతం. కొలతలశాస్త్ర వినియోగంతోనే ఆరోగ్యం సిద్ధిస్తూ, సుఖజీవనానికి దారి తీస్తుంది. జీవన ప్రమాణాలు పెరగడానికి, పర్యావరణ పరిరక్షణకు కొలతలు పునాదులుగా మారాయని మరువరాదు. 'ప్రపంచ కొలతలశాస్త్ర దినం' వేదికగా మన ఆరోగ్య పరిరక్షణ, జీవన ప్రమాణాల పెరుగుదలలో కొలతల ప్రాధాన్యతలను సాధారణ జనానికి వివరించడం జరుగుతుంది. కరోనా మహమ్మారి సంక్షోభ సమయంలో కూడా వైరస్ వ్యాప్తి, నిర్ధారణ పరీక్షలు, కేసులు, రికవరీలు, పాజిటివిటీ రేటు, మరణాల రేటు లాంటి విలువైన సమాచారం కొలతలశాస్త్రంతో మాత్రమే జరిగిందని తెలుసుకోవాలి. నేటి అత్యాధునిక డిజిటల్ యుగంలో కొలతలశాస్త్రం ప్రధాన భూమికను నిర్వహిస్తోందని నమ్మాలి. నేడు ప్రపంచవ్యాప్తంగా యస్ఐ యూనిట్లు ఏకరూప ప్రమాణాలుగా పొడవును మీటర్లు, కాలాన్ని సెకన్‌లు, ద్రవ్యరాశిని కిలోగ్రామ్‌లు, ఉష్ణోగ్రతను డిగ్రీ కెల్విన్‌లు, పదార్థ పరిమాణాన్ని మోల్‌లు, ఎలక్ట్రిక్ కరెంట్‌ను ఆంపియర్లు, ల్యుమినస్ ఇంటెన్సిటీని కాండెలా యూనిట్లలో సూచించడం జరుగుతున్నది.

కొలతల్లో మోసాలు, ఆహార కల్తీలు, నకిలీ లీలలు:

భారతదేశంలో చేసిన 'లీగల్ మెట్రాలజీ ఆక్ట్, 2009' చట్టం ప్రకారం అమ్మకాలు, కొనుగోలు సందర్భాలలో తూనికలు, కొలతల ప్రాధాన్యత చాలా ఉంటుంది. కొలతల్లో మోసాలు, నకిలీ వస్తువులు, ఆహార కల్తీలు లాంటి వినియోగదారులకు జరిగే అన్యాయాలను నియంత్రించడానికి లీగల్ మెట్రాలజీ శాఖ ఏర్పాటు చేయడం జరిగింది. వాతావరణంలో ప్రతికూల మార్పులు, కరువుకాటకాలు, అకాలవర్షాలు, వడగాలుల విపరీతాలు, ఆహార కొరత, ఆహార వ్యర్థాలు, పోషకాహార అభద్రత లాంటి సమస్యలు నేడు ప్రపంచ మానవాళి భవితను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. నిరుపేద నుంచి కుబేరుల వరకు అందరి జీవితాల్లో తూనికలు, కొలతల ప్రాధాన్యం ఉంటుందని గమనించి మార్కెట్ మోసాలను గుర్తిస్తూ, సరైన మార్గంలో అరికడుతూ, మోసాలు/కల్తీలు/నకిలీ వస్తువుల మాయాజాలాలకు వ్యతిరేకంగా పోరాడవలసిన అగత్యం ఏర్పడింది. ఈ విషయంలో ఏమరుపాటు ప్రజారోగ్యం, ఆర్థిక స్థితులపై తీవ్ర ప్రభావాన్ని చూపనుందని గమనించాలి.

నిత్య జీవితంలో ఏ వస్తువులు కొన్నా, అమ్మినా సరైన కొలతలు ఉండేలా కొనుగోలుదారులు, అమ్మకం దారులు జాగ్రత్త పడాలి. కొలతల్లో మోసాలను అరికడుతూ, ఆనందమయ జీవితాలకు కొలతలను పునాదులుగా చేసుకుందాం. సరైన కొలతలకు విలువ ఇద్దాం, 800 కోట్ల ప్రపంచ జనుల ప్రాణాలు కాపాడుతుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

ఎంపీ అవినాష్ రెడ్డి మళ్లీ ట్విస్ట్

సీబీఐ కార్యాలయానికి బయలుదేరినట్టే బయల్దేరి.. పులివెందుల బాట.

హైదరాబాద్ మే 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):);: తెలుగు రాష్ట్రాల్లో పెను ప్రకంపనలు రేపిన మాజీ మంత్రి వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్ రెడ్డి మళ్లీ ట్విస్ట్ ఇచ్చారు. గత విచారణ సమయంలో ట్విస్ట్ ఇచ్చిన మాదిరిగానే.. నేడు కూడా అదే ట్విస్ట్ ఇవ్వడం గమనార్హం. సీబీఐ కార్యాలయానికి బయలుదేరినట్టే బయల్దేరి.. మార మధ్యలోనే హుటాహుటిన ఆయన పులివెందుల దారి పట్టారు. ఎంపీ తల్లి శ్రీలక్ష్మి అనారోగ్యంతో పులివెందుల ఆసుపత్రిలో చేరారని ఫోన్ రావడంతో ఆయన పులివెందులకు బయలుదేరారు. కా?గా శ్రీలక్ష్మికి గుండెపోటు వచ్చినట్లుగా తెలుస్తోంది. వాస్తవానికి.. ఉదయం నుంచి కూడా అవినాష్ రెడ్డి విచారణకు హాజరవ ్రతారా.. లేదా? అనేది సందిగ్ధంగానే ఉంది. విచారణకు హాజరు కావాల్సిన సమయం ఆసన్నమైనా కూడా ఆయన తన న్యాయవాదులతో విచారణకు వెళ్లాలా.. వద్దా.. అనేదానిపై చర్చలు నిర్వహిస్తూ ఉండిపోయారు. చర్చలు ముగిశాక వెంటనే తన కాన్వాయ్‌లో బయలు దేరారు. మీడియా మొత్తం ఆయన సీబీఐ కార్యాలయానికే బయల్దేరారనే అనుకుంది. కానీ ఆయన పులివెందుల రూటు పట్టారు. గత విచారణ సమయం(ఈ నెల 16న)లోనూ అవినాష్ రెడ్డి అలాగే చేశారు. విచారణకు హాజరవుతున్నట్లుగా కారులో బయలుదేరి వెంటనే పులివెందుల దారి పట్టారు. ఈ పరిస్థితుల్లో సీబీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది..? అనేదానిపై సర్వత్రా అవినాష్ అనుచరుల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

ఏ పార్టీలో చేరేది క్లారిటీతోనే ఉన్నా.. జూన్‌లో నిర్ణయం ప్రకటిస్తా.. జూపల్లి

హైదరాబాద్ మే 19 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఏ పార్టీలో చేరాలనే దానిపై ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మొదట బీజేపీలో చేరబోతున్నారని వార్తలు వచ్చినప్పటికీ జూపల్లి మాత్రం ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. అలాగే సొంత పార్టీ పెట్టబోతున్నట్లు కూడా ప్రచారం జరిగింది. తాజాగా వీటన్నింటిపై మాజీ మంత్రి స్పష్టత నిచ్చారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన... "ఏ పార్టీలో చేరేది క్లారిటీతోనే ఉన్నా.. జూన్‌లో నిర్ణయం ప్రకటిస్తాను" అని తేల్చి చెప్పారు. అలాగే తమ వెంట రావడానికి చాలామంది సిద్ధంగా ఉన్నట్లు జూపల్లి కృష్ణారావు ప్రకటించారు.

జూపల్లి ఇంకా మాట్లాడుతూ.. కర్ణాటక ఫలితాలను చూసి సీఎం కేసీఆర్ భయపడ్డారని... అందుకే వెంటనే పార్టీ మీటింగ్ పెట్టారని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కూడా అవే ఫలితాలు వస్తాయన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని పాలించే అర్హత కోల్పోయారని.. ఆయనను ప్రజలు మళ్లీ గెలిపించకూడదని అన్నారు. సీఎం తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాలు, దిగజారుడు మాటలు చెప్పాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. కేసీఆర్‌కు క్రెడిబిలిటీ లేదన్నారు. అంబేడ్కర్ ప్రతిపక్షాలను లేకుండా చేయాలని చెప్పారా అంటూ నిలదీశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎందుకు కొన్నారని... ఇదేనా మీ నీతి అని అడిగారు. అంబేడ్కర్‌కు కేసీఆర్ ఎన్ని సార్లు పూలమాల వేశారని ప్రశ్నించారు. దళిత బంధుకు ఇప్పుడు చేస్తున్న కేటాయింపులతో దళితులందరికీ ఇవ్వాలంటే 168 ఏళ్లు పడుతుందని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పాలన యంత్రాంగం కుప్పకూలిందన్నారు. ఎవరికి దొరికింది.. వారు దోచుకుంటున్నారని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శలు గుప్పించారు.

ఏ ఆధారం వారికి బ్యాంకులే జీవనాధారం

–జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇన్చార్జ్ కర్రి వేణుమాధవ్

విశాఖపట్నం మే 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);బ్యాంకుల్లో పనిచేస్తున్న స్వర్ణకార అప్రైజర్ల వల్ల బ్యాంకు మొత్తం ఆదాయం వచ్చి బ్యాంకు మనుగడకు దోహదపడుతున్న బ్యాంకుల్లో పనిచేస్తున్న స్వర్ణకార అప్రైజర్లకు మాత్రం ఎటువంటి ఆధారం లేకుండా సిస్టం ఉండడం పట్ల ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఢిల్లీ ఇంచార్జ్ ఆవేదన వ్యక్తం చేశారు తన సంస్థ యొక్క అభివృద్ధి కోసం పూర్తి సమయాన్ని పెట్టి బ్యాంక్ అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్న నూటికి 90 శాతం మంది బ్యాంకులో వచ్చే ఆదాయం చాలీచాలక తమ జీవితాలను వెల్లపుచ్చుతున్నారని విధి వక్రించి కొంతమందికి ఆరోగ్య సమస్యలు వస్తే ఆ వచ్చే జీతం నెలవారి వచ్చే ఆదాయాన్ని హాస్పటల్ ఖర్చులకే సరిపోతుందని మరికొన్ని వేజర్ అనారోగ్య సమస్యలు వచ్చినవారు జీవితం ఎటువంటి భద్రత లేక అప్రైజర్లుగా చేసి తమ కుటుంబాలను అనాధలు చేశామని ఆవేదన వ్యక్తం చేస్తున్న కుటుంబాలను స్వయంగా చూసి చలించిపోయిన రాష్ట్ర స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ అప్రైజర్ల జీవితాల్లో శాశ్వతమైనటువంటి ఆనందం వచ్చే విధంగా ఆరోగ్య భద్రత ఉద్యోగ భద్రత జీవనానికి సరిపడే విధంగా బ్యాంకుల యొక్క విధివిధానాలు మార్పు కోసం జాతీయస్థాయిలో పోరాటానికి సిద్ధమవుతున్నట్టుగా కర్రి వేణుమాధవ్ తెలియజేశారు గురువారం విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ మేనేజర్ కే శ్రీనివాసరావు బ్యాంకు ఏజీఎం సాహుగార్లతో అరగంటకు పైగా జరిగినటువంటి చర్చల్లో విశాఖ జోన్ పరిధిలో ఉన్నటువంటి కొన్ని సమస్యలను వారికి తెలియపరచి మానవతా కోణంలో వారి కుటుంబాల జీవన మనుగడకు ఆటంకం కలగకుండా చూడాలని రెండో అప్రైజర్ వ్యవస్థని మార్పులు చేసి అందుబాటులో ఉన్నటువంటి మరొక బ్రాంచి నుంచి అప్రైజర్ యూనియన్ వారి సూచన ప్రకారం ముందుకు వెళ్లాలని బ్యాంకులు కి ఆదాయ మార్గంలో బంగారు తాకట్టు రూపేనా వచ్చే ఆదాయంతో మాత్రమే బ్యాంకులో మనుగడ సాగిస్తున్నాయని ముఖ్యంగా ప్రతివారు గుర్తుంచుకోవాల్సిన విషయం బంగారం విషయంలో ప్రతి సంవత్సరం నాలుగు నుంచి ఆరు శాతం బంగారం రేటు పెరగడం వల్ల బంగారు తాకట్టు వ్యాపారంలో ఏ బ్యాంకు కూడా నష్టం వాటిల్లదని ఇంత లాభం చేకూరుస్తున్న కుటుంబాలకు మాత్రం సరైన జీవన విధానాన్ని మిగతా స్టాప్ తో కలిపి మెరుగైన ఉద్యోగ భద్రత ఆరోగ్య భద్రత కల్పించే దిశగా బ్యాంకులో ముందుకు వెళ్లాలని వేణుమాధవ్ జోనల్ మేనేజర్ కే శ్రీనివాసరావు గారిని ప్రత్యేక విజ్ఞప్తి చేసి వీటిని పై అధికారులకు పంపవలసిందిగా కోరారు

యూబిఎస్ గ్రూప్ ఏజీతో క్రెడిట్ సూయిస్ గ్రూప్ ఏజీ యొక్క ప్రతిపాదిత విలీనాన్ని ఆమోదించిన సిసిఐ

న్యూఢిల్లీ, మే19:కాంపిటీషన్ కమీషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) యూబిఎస్ గ్రూప్ ఏజీతో క్రెడిట్ సూయిస్ గ్రూప్ ఏజీ యొక్క ప్రతిపాదిత విలీనాన్ని ఆమోదించింది.యూబిఎస్ గ్రూప్ ఏజీ (యూబి ఎస్) అనేది ఒక బహుళజాతి పెట్టుబ డి బ్యాంకు మరియు స్విట్జర్లాండ్‌లో స్థాపించబడిన మరియు ఆధారితమైన ప్రపంచవ్యాప్తంగా క్రియాశీలకంగా ఉన్న ఆర్థిక సేవల సంస్థ. యూబిఎస్ వ్యాపారాలలో సంపద నిర్వహణ, ఆస్తి నిర్వహణ, పెట్టుబడి బ్యాంకింగ్ సేవలు మరియు రిటైల్ మరియు కార్పొరేట్ బ్యాంకింగ్ ఉన్నాయి. భారతదేశంలో యూబిఎస్ వ్యాపారం ప్రధానంగా బ్రోకరేజ్ సేవలపై దృష్టి సారించింది.

క్రెడిట్ సూయిస్ గ్రూప్ ఏజీ (క్రెడిట్ సూయిస్) అనేది స్విట్జర్లాండ్‌లో స్థాపించబడిన మరియు ఆధారితమైన బహుళజాతి పెట్టుబడి బ్యాంకు మరియు ఆర్థిక సేవల సంస్థ. క్రెడిట్ సూయిస్ ప్రపంచవ్యాప్తంగా చురుకుగా ఉంది మరియు దాని వ్యాపారాలలో సంపద నిర్వహణ, ఆస్తి నిర్వహణ, పెట్టుబడి బ్యాంకింగ్ సేవలు మరియు రిటైల్ మరియు కార్పొరేట్ బ్యాంకింగ్ ఉన్నాయి. భారతదేశంలో క్రెడిట్ సూయిస్ యొక్క వ్యాపారాలు సంపద నిర్వహణ మరియు పెట్టుబడి బ్యాంకింగ్ సేవలను కలిగి ఉంటాయి.

ప్రతిపాదిత కలయిక యూబిఎస్ మనుగడలో ఉన్న చట్టపరమైన సంస్థ (ప్రతిపాదిత కలయిక)తో శోషణ విలీనం ద్వారా క్రెడిట్ సూయిస్ యొక్క ప్రతిపాదిత సముపార్జనను కలిగి ఉంటుంది.

లేబర్ మొబిలైజేషన్ 80 శాతం కావాలి –జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, మే 19 (నేటి నిజం ప్రతినిధి) జిల్లాలోని అన్ని మండలాల్లో ఆక్టివ్ లేబర్లో 80 శాతం లేబర్ మొబిలైజేషన్ జరగాలని, లేబర్ వేజ్ రేట్ 200 కన్నా తక్కువ ఉండరాదని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు.

శుక్రవారం వివిధ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లేబర్ మొబిలైజేషన్ 80 శాతం కన్నా తక్కువ ఉన్నట్లైతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కూలీ 200 రూపాయల కన్నా తక్కువ ఉండరాదన్నారు. లేబర్ ఎక్కువ పని గంటలు చేసేలా చూడాలన్నారు.

ఎండ తీవ్రత ఉన్నందున ఉపాధి కూలీలు పనిచేసే చోట తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఈ సంవత్సరం హరితహారం లో జిల్లాలో 50 లక్షల మొక్కలు నాటడం లక్ష్యమని, ఆ మేరకు స్థలాలను గుర్తించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఎవెన్యూ ప్లాంటేషన్ , ఇన్ఫ్రాస్ట్రక్చర్ , వైకుంఠధామాలు ,డంపు యార్డులలో, రోడ్డుకు ఇరువైపులా ఉన్న మొక్కల గ్యాప్స్ గుర్తించి,కొత్త మొక్కలు పెట్టాలని సూచించారు.

ధాన్యం కొనుగోళ్ళు వేగవంతం చేయాలని,జిల్లాలో ధాన్యం రవాణాకు లారీల కొరత రాకూడదని తెలిపారు.

లారీల మొబిలైజేషన్లో రెవిన్యూ, ట్రాన్స్పోర్ట్ అధికారులు కోఆర్డినేషన్ చేసుకుంటూ ఎలాంటి సమస్య లేకుండా చూడాలన్నారు.

జిల్లాలో ధాన్యం కొనుగోళ్ళు బాగా జరుగుతున్నాయని, కొన్నిచోట్ల నిర్లక్ష్యం కనిపిస్తుందని, ఆయా సెంటర్ల సూపర్వైజరీ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

జీవో 59 లో చెల్లించాల్సిన మొత్తం ఐదు లక్షల లోపు ఉన్న లబ్ధిదారులు వెంటనే చెల్లింపులు చేసేలా చర్యలు తీసుకోవాలని తాసిల్దారులకు సూచించారు.

అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను గ్రామం వారీగా ఈనెల 26 లోగా అందించాలని తహసిల్దార్లకు ఆదేశించారు.

ఓటర్ జాబితా రిలేటెడ్ పనులు బాగా చేశారని తహసిల్దారులను అభినందించారు. ఫోటో సిమిలర్ ఎంట్రీ, డెలిశన్స్ తదితరాలకు సరి అయిన చర్యలు తీసుకోవాలని, ఒకటికి రెండుసార్లు పరిశీలించి ప్రాపర్ గా చేయాలని సూచించారు. అదేవిధంగా ఒకే ఇంటి నంబర్తో 6 మంది కన్నా ఎక్కువ ఓటర్లు ఉన్న గృహాలను విధిగా పరిశీలించాలని తెలిపారు. బి ఎల్ ఓ ల వివరాల జాబితాను పొలిటికల్ పార్టీల ప్రతినిధులకు ఇవ్వాలన్నారు.

ఈనెల 17 నుండి 23 వరకు కొనసాగుతున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో ఆయా నిర్దేశిత పనులను సజావుగా చేయాలని ఎంపీడీవో, ఎంపీవో, పంచాయతీ సెక్రెటరీలకు సూచించారు.

ఈనెల 22 నుండి 24 వరకు జిల్లా స్థాయిలో నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీలు విజయవంతం చేయాలని,అందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. క్రీడా పోటీలు ఉదయం సాయంత్రం వేళలో నిర్వహించాలని, క్రీడాకారులకు భోజన, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

మండల స్థాయి క్రీడలను విజయవంతం చేసిన అధికారులందరిని కలెక్టర్ అభినందించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీ సీఈవో ఎల్లయ్య, డిపిఓ సురేష్ మోహన్, సివిల్ సప్లై స్ డి ఎం సుగుణ బాయ్, మెప్మా పీడీ గీత, డీఎస్ఓ వనజాత, ఆర్డీఓ శివలింగయ్య, డిఆర్డిఏ అదనపు పీడీలు, మండల ప్రత్యేక అధికారులు, ఆయా అధికారు లు, ప్యాక్స్ సీఈఓ లు, ఆర్ఐవోలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

మే 21 న నిజామాబాద్లో బీసీల రాజ్యాధికార సమ్మేళనం: దాసు సురేశ్

హైదరాబాద్ మే 19 (ఎక్స్ ప్రెస్ న్యూస్);మే 21 ఆదివారం రోజున నిజామాబాద్లో న్యూ అంబెడ్కర్ భవన్ నందు బీసీల రాజ్యాధికార సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాలలో బీసీలు వెనకబాటుతనాన్ని అధికమించక పోవడానికి గత పాలకులు ఈ వర్గాలపై చూపిన వివక్షే కారణమని పేర్కొన్నారు. .రాజ్యాధికారంలో బీసీలకు సైతం సమాన అవకాశాలు ఉండాలన్న తలంపుతో ఉద్యమిస్తున్న బీసీ రాజాధికార సమితి మే 21 ఆదివారం రోజున ఉదయం 10 గంటల నుండి బీసీల రాజ్యాధికార సదస్సును నిజామాబాద్ లో ఘనంగా నిర్వహించనున్నట్లు దాసు సురేశ్ తెలిపారు..బీసీ వాదులందరూ ఈ సమావేశానికి పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఇదే సమావేశంలో నిజామాబాద్ జిల్లా పూర్తిస్థాయి కమిటీని ప్రకటించనున్నామని పేర్కొన్నారు.

ముగ్గురు జాతీయ క్రీడ పురస్కార గ్రహీతలకు ప్రశంస పత్రాలు, ట్రోఫీలు అందజేసిన కేంద్ర క్రీడల మంత్రి

న్యూఢిల్లీ, మే19:వివిధ కారణాల వల్ల రాష్ట్రపతి నుంచి పురస్కారాలను అందుకోలేకపోయిన జాతీయ క్రీడల పురస్కార గ్రహీతలకు ఈ రోజు కేంద్ర క్రీడల శాఖ మంత్రి శ్రీ అనురాగ్ సింగ్ ఠాకూర్ ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. మంత్రి నివాసంలో ఈ పత్రాలను అందించారు. ఈ రోజు జరిగిన చిన్నపాటి సమావేశంలో, భారత షూటర్ అంజుమ్ మౌద్గిల్ (అర్జున పురస్కారం), హాకీ శిక్షకుడు సర్పల్ సింగ్ (ద్రోణాచార్య పురస్కారం), దివంగత టెన్నిస్ శిక్షకుడు నరేష్ కుమార్ (ద్రోణాచార్య పురస్కారం) తరపున ఆయన కుటుంబ సభ్యులు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలను అందుకున్నారు.

అంజుమ్‌కు 2019 సంవత్సరం అర్జున అవార్డును, హాకీ శిక్షకుడు సర్పల్ సింగ్‌కు 2021 సంవత్సరం ద్రోణాచార్య పురస్కారాన్ని, దివంగత నరేష్ కుమార్ తరపున ఆయన మనవరాలు శివాని మిర్చందానీకి క్రీడల మంత్రి పురస్కారాలు అందజేశారు. నరేష్ కుమార్‌కు 2020 సంవత్సరం ద్రోణాచార్య అవార్డును ప్రకటించారు.

ప్రివెంటివ్ విజిలెన్స్‌పై ప్రభావశీల సెషన్‌ను నిర్వహించిన ఎన్ఎండిసి

న్యూఢిల్లీ, మే19: ప్రివెంటివ్ విజిలెన్స్ (నివారక/ ముందస్తు నిఘా) అన్న అంశంపై భారత్‌లోని అతిపెద్ద ఇనుపఖనిజ ఉత్పత్తిదారు అయిన ఎన్ఎండిసి బుధవారంనాడు హైద్రాబాద్‌లోని కేంద్ర కార్యాలయంలో సెషన్‌ను నిర్వహించింది.

కేంద్ర విజిలెన్స్ కమిషన్ అదనపు కార్యదర్శి డాక్టర్ ప్రవీణ్ కుమారి సింగ్ కీలకోపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (ఉత్పత్తి) శ్రీ దిలీప్ కుమార్ మొహంతి. సివిఒ శ్రీ బి. విశ్వనాథ్, ఎన్ఎండిసి సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, సిబ్బందితో కలిసి పాల్గొన్నారు.

ముందస్తు నిఘా ప్రాముఖ్యతను పట్టి చూపుతూ, బాధ్యత, పారదర్శకత అన్నవి ఒక సంస్థకు మూల నిబంధనలు, సూత్రాలని డాక్టర్ ప్రవీణ్ కుమారి సింగ్ అన్నారు. అంతర్గత సామర్థ్యాన్ని పెంపొందించుకోవడానికి, సంభాషణల ద్వారా అవగాహనను పెంచుకోవడం ద్వారా సాధించగలిగే నిజమైన ముందస్తు నిఘా అన్నది వ్యక్తులు వారి చర్యలు, ప్రక్రియలకు జవాబుదారీగా ఉంచుతుంది. సంస్థాగత లక్ష్యాలను అర్థం చేసుకునేందుకు, నైతికత, సమగ్రతకు చెందిన అంశాలను పరిష్కరించేందుకు తమ సహచరులు, సహాయక ఉద్యోగులతో కంపెనీ సీనియర్ ఉద్యోగులు సానుకూల ధోరణితో వ్యవహరిస్తూ, సంభాషించాలి. సమగ్రతను ఒక జీవన విధానంగా చేసే సంస్కృతిని సుపరిపాలన డిమాండ్ చేస్తుందని డాక్టర్ ప్రవీణ్ కుమారి సింగ్ పేర్కొన్నారు.

8వ డివిజన్ లో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

ఖమ్మం, మే19: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ గోపాలపురం ప్రాథమిక పాఠశాల నందు ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్ కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలందరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ప్రభుత్వం ఉచితంగా అందించే కళ్లద్దాలను పొందాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సుడా డైరెక్టర్ దేవభక్తుని కిషోర్, సిటీ లైబ్రరీ డైరెక్టర్ గొల్లపూడి రాంప్రసాద్, సీనియర్ నాయకులు సురేష్, అశోక్, వీరేందర్, కార్పొరేటర్ లకవత్ సైదులు, 8వ డివిజన్ నాయకులు, మహిళలు, డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ రాంబాబు, కంటి వెలుగు వైద్య సిబ్బంది, మున్సిపల్ అధికారులు, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో భానుడి భగభగలు.. నల్లగొండ, కరీంనగర్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు..

హైదరాబాద్, మే19: తెలం గాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. రాష్ట్రం మొత్తం నిప్పుల కొలిమిలా మారింది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వరుసగా ఎనిమిదో రోజు 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. భారీ ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో.. జనాలు ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నారు.

రాష్ట్రంలో కరీంనగర్, నల్లగొండ జిల్లాల్లో అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. కరీంనగర్ జిల్లాలోని వీణవంక, నల్లగొండ జిల్లాలోని దామరచర్లలో 45.4 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. నిర్మల్ జిల్లా కడెం పెద్దూరులో 45.1 డిగ్రీలు, మంచిర్యాల జిల్లా జన్నారంలో 44.9, సూర్యాపేట జిల్లా మోతెలో 44.8, గరిడేపల్లిలో 44.8, మంచిర్యాల జిల్లా దండేపల్లిలో 44.5, రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రాంగిలో 44.5, కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో 44.5, పెద్దపల్లి జిల్లా ముత్తారంలో 44.5, పెద్దపల్లి జిల్లా రామగుండంలో 44.5, కుమ్రం భీం జిల్లా కెరిమెరిలో 44.4, నిజామాబాద్ జిల్లా భోధన్‌లో 44.3 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి.

ఖైరతాబాద్‌లో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు..

హైదరాబాద్ నగరంలో ఖైరతా బాద్‌లో అత్యధికంగా 42.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. కాప్రాలో 41.3, ఉప్పల్‌లో 41.2, చార్మినా ర్‌లో 41.1, కుత్బుల్లాపూర్‌లో 40.9, నాంపల్లిలో 40.7, సరూర్‌నగర్‌లో 40.5, కూకట్‌పల్లిలో 40.4, హిమాయత్‌నగర్‌లో 40.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదు అయినట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.

ఇంధన రంగంలో జీవ ఇంధనాలు అత్యంత ప్రాధాన్యం

న్యూఢిల్లీ, మే19:ఇంధన రంగంలో జీవ ఇంధనాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ పంకజ్ జైన్ అన్నారు. జీ-20 దేశాల సహకారంతో జీవ ఇంధనాల వినియోగం పూర్తి సామర్థ్యం మేరకు జరుగుతుందన్నారు. ముంబైలో జరిగిన 3వ ఎనర్జీ ట్రాన్సిషన్ వర్కింగ్ గ్రూప్ మీటింగ్‌లో భాగంగా 2003 మే 15న ముంబైలో కేంద్ర పెట్రోలియం, సహజవాయువు మంత్రిత్వ శాఖ నిర్వహించిన గ్లోబల్ బయోఫూయల్ అలయన్స్ సెమినార్‌లో ఆయన ప్రసంగించారు. జీవ ఇంధనాల ప్రాధాన్యత వివరించిన శ్రీ పంకజ్ జైన్ జీవ ఇంధనాలు పూర్తి స్థాయిలో వినియోగంలోకి రాలేదన్నారు. స్వచ్ఛమైన ఇంధన వినియోగానికి పెరుగుతున్న ప్రాధాన్యత, బహుళ వినియోగానికి ఉన్న అవకాశాలు, సాంకేతికంగా ఉన్న ఆర్థిక వెసులు బాటు, నిధుల సమీకరణ తదితర అంశాల్లో జీవ ఇంధనాలు సానుకూల ప్రయోజనాలు కలిగి ఉన్నాయని శ్రీ జైన్ పేర్కొన్నారు. సానుకూల ప్రయోజనాలు కలిగి ఉన్న జీవ ఇంధన రంగం ప్రతి ఒక్కరి దృష్టిని ఆకర్షిస్తోందని అన్నారు.

జీవ ఇంధనాల వినియోగం వల్ల ఆర్థికాభివృద్ధిని సులభంగా సాధించవచ్చునని శ్రీ జైన్ అన్నారు. ఇంధన భద్రత కల్పించడం, అందుబాటు, వెసులుబాటు అంశాల్లో కూడా జీవ ఇంధనాలు సహకారం అందిస్తాయన్నారు. జీవ ఇంధన వనరుల వినియోగం వల్ల కర్బన ఉద్గారాల విడుదల తగ్గుతుందన్నారు. "సాంకేతికంగా సాధించిన పురోగతి వల్ల వివిధ రూపాల్లో జీవ ఇంధనాలు (చెరకు, మొక్కజొన్న, వ్యవసాయ వ్యర్థాలు, వెదురు మొదలైనవి) అందుబాటులోకి వచ్చాయి. జీ-20 దేశాల మధ్య సహకారం మరింత పెరిగితే ప్రపంచ బయో-ఇంధన మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేయడానికి అవకాశం కలుగుతుంది. ఇంధనాలను పూర్తి సామర్థ్యం మేరకు వినియోగించడానికి వీలవుతుంది.'' అని శ్రీ జైన్ వివరించారు.

సెమినార్ లో ప్రముఖ చమురు, సహజవాయువు సంస్థల చైర్‌పర్సన్‌లు , ఎగ్జిక్యూటివ్‌లు, ఐఈఎ, , టోటల్ ఎనర్జీస్, షెల్, లాంజాటెక్, ఐఈఎ ఎనర్జీ ఫ్యూటూరియా వంటి అనేక అంతర్జాతీయ ఇంధన సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. సాంకేతిక అంశాలు , జీవ ఇంధన వినియోగం, సహకారం, వాణిజ్య అంశాలపై చర్చలు జరిగాయి. బయో-ఇంధన రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశం అభిప్రాయపడింది. సాఫ్ ఆల్కహాల్ నుంచి జెట్, బయోడీజిల్, కంప్రెస్డ్ బయోగ్యాస్ ఇథనాల్ ఉత్పత్తి, పునరుత్పాదక డీఎంఈ మొదలైన అంశాలు చర్చకు వచ్చాయి.

చమురు సహజవాయువు రంగం, ఐఈఎ, బయోఫ్యూచర్ ప్లాట్‌ఫారమ్ వంటి అంతర్జాతీయ సంస్థలు, జీ-20 దేశాల ప్రతినిధులు,సీఐఐ, అసోచం వంటి సంస్థలు, ప్రముఖ ఆటోమొబైల్ తయారీదారులు, ఉత్పత్తిదారులు, సాంకేతిక నిపుణులు సెమినార్ లో పాల్గొని సూచనలు, సలహాలు అందించారు.

తారెత్తిస్తున్న ఎండలు -మలమల మాడుతున్న కూలీలు..

అమరావతి, మే19: భానుడి ప్రచండ వీక్షణతో ఎండలు తారెత్తిస్తున్నాయి. బయట తిరగొద్దని విపత్తుల నిర్వహణ విభాగం హెచ్చరిస్తున్నా పొట్టకూటి కోసం కూలీలు పనులకు వెళ్లక తప్పదు ఎండ తీవ్రత అధికంగా వున్నా కనీస వసతులు లేక కూలీలు ఇక్కట్లకు గురవు తున్నారు. దీంతో తీవ్ర ఎండల్లో సైతం ఉపాధి హామీ పనులకు కూలీలు వెళ్తున్నారు. ఉదయం 7 నుంచి 11గంటల వరకు కూలి పనులు చేస్తున్నారు. రాష్ట్రంలోని దాదాపు 600 మండలాల్లో నిత్యం ఒక్కో మండలంలో 1000 నుంచి 2వేల మంది కూలీలు పనులు నిర్వహిస్తున్నారు.

గతంలో ఉపాధి కూలీకి రోజుకు రూ.257 చెల్లించగా, ప్రస్తుతం రూ.272కు పెంచారు. కొలతలు కూడా తగ్గించారు. అయి తే ఉపాధి కూలీలకు సరైన వసతుల కల్పించకపోవడంతో ఎండలోనే పనులు చేస్తున్నారు. పని ప్రదేశంలో నీడ, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు- ఉంచాలనే నిబంధన అమలు కావడం లేదు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న చోట అధికారులు కూలీలకు వసతులు కల్పించాలి. ప్రతీ గ్రామంలో కనీసంగా 300 మందికిపైగా కూలీలు ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉండడంతో కూలీలకు అనుగుణం గా తాగునీటి సౌకర్యం కల్పించాలి. అయితే ఫీల్డ్ అసిస్టెంట్లు- ఒకటి, రెండు కవర్లతో నీడ కల్పిస్తున్నా రు.

అవి సరిపోకపోవడంతో కూలీలు చెట్ల నీడలో సేద తీరుతున్నారు. పనికి వెళ్లే సమయంలో కూలీలే నీటి బాటిల్ తీసుకెళ్తున్నారు. పని ప్రాంతాల్లో తాగునీరు అందుబాటు-లో లేకపోవడంతో దాహంతో ఇబ్బంది పడుతున్నారు. కూలీలు డీహైడ్రేషన్‌కు గురవ్వకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు- అందజేయాల్సి ఉన్నా ఎక్కడా అమలు కావడంలేదు. కూలీలు ఎక్కువగా పని చేస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు- చేయాలి. ఇది కూడా అమలుకు నోచుకోవడం లేదు. ఇప్పటికే ఎండ తీవ్రత పెరగ్గా, అప్రమత్తంగా లేకపోతే కూలీలకు ఆరోగ్య సమస్య లు తప్పవు. ప్రతీరోజు ఉదయం 8గంటలకు కూలీ లు పనులకు వస్తుండగా, 11గంటలకు హాజరు వేస్తున్నారు. తిరిగి మధ్యాహ్నం 3గంటలకు హాజరు తీసుకోవాల్సి ఉంటు-ంది.

అప్పటి వరకు సేద తీరడానికి వారికి సరైనా నీడ, తాగునీటు- అందుబాటు-లో ఉండడంలేదు. ఇటీ-వల ప్రభుత్వం నూతన సాఫ్ట్‌నివేర్‌ను రూపొందించింది. సాంకేతిక ఇబ్బందులు వస్తుండటంతో కూలీలు చాలా సేపు పనిచేసే ప్రదేశాల్లోనే వేచి ఉంటు-న్నారు. వేనవిలో వ్యవసాయ పనులు లేకపోవడంతో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలు జీవనం సాగిస్తున్నారు. వ్యవసాయ సీజన్ల సమయంలోనూ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించేందుకు వ్యవసాయానికి అనుసంధానం చేయాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉండగా, అది నెరవేరడం లేదు. వ్యవసాయానికి అనుసంధానం చేస్తే అటు- కూలీలతోపాటు-, రైతులకు కూడా మేలు జరుగుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

నిర్దేశించిన లక్ష్యాల మేరకు గడువులోగా పని దినాలు ఉపయోగించన-?లటెతే అలాంటి వారందరికీ ఉద్వాసన తప్పదని అధికారులు హెచ్చరిస్తున్నారు. అనేక ఏళ్లుగా పని చేస్తున్న క్షేత్ర సహాయకులు తమ ఉద్యోగాలను కాపాడుకునేందుకు మండు-టె-ండలో ఎలాంటి ఉపశమన సదుపాయాలూ కల్పించకుండా కూలీలతో పనులు చేయిస్తున్నారు. మంచినీళ్లు, మజ్జిగ ఎలాగూ సరఫరా చేయడం లేదు. తీవ్రమైన ఎండలో అస్వస్థతకు గురయ్యే కూలీలకు పని ప్రదేశాల్లో ప్రాథమిక వైద్యం అందించే ఫస్ట్ ఎయిడ్ కిట్లు- కూడా లేవు. నరేగా అమలులో క్షేత్రస్థాయిలో రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న దాదాపు 13 వేల మంది క్షేత్ర సహాయకులు ఎంతో కీలకం. కూలీలను పని ప్రదేశాలకు రప్పించి వారితో పని చేయించడంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. వీరిలో ఒక్కొక్కరు ఏడాదిలో తమ పరిధిలో 7,500 పని దినాలు ఉపయోగించుకునేలా కూలీలకు పని కల్పించాలి. ఈ నిబంధన చాలాకాలంగా ఉన్నా లక్ష్యాన్ని చేరుకోని క్షేత్రస్థాయి సహాయకులను కొద్దికాలంగా తొలగిస్తున్నారు.

గత ఏడాది నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోలేదన్న కారణంగా దాదాపు 600 మందిని అధికారులు పక్కన పెట్టారు. ఈ ఏడాది కూడా ఇప్పటి నుంచే అధికారులు క్షేత్ర సహాయకులపై ఒత్తిడి పెంచడంతో వారంతా కూలీలతో మాడు పగిలే ఎండల్లో పనులు చేయిస్తున్నారు. రాయలసీమ, కోస్తాలోని పలు జిల్లాల్లో 43 నుంచి 45 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు హడలిపోతున్నారు. అయితే తమ ఉద్యోగాలను కాపాడుకునేందుకు కూలీలను కొన్ని చోట్ల బలవంతంగా క్షేత్రసహాయకులు పనుల్లోకి తీసుకొస్తున్నారు. పని ప్రదేశాల్లో నీడ కల్పించకపోగా.. దాహార్తి తీర్చుకోడానికి మజ్జిగ, మంచినీళ్లు కూడా సరఫరా చేయడం లేదని చెబుతున్నారు.

ఢిల్లీ గుజరాతీ సమాజ్ ఏర్పాటై 125 సంవత్సరాలు

న్యూఢిల్లీ, మే19:ఢిల్లీ గుజరాతీ సమాజం ఏర్పాటై 125 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా న్యూఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి శ్రీ అమిత్ షా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శ్రీశ్రీ లక్ష్మీనారాయణ్ ట్రస్ట్ కు చెందిన గుజరాత్ సీనియర్ సెకండరీ పాఠశాలలో సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్, డాక్టర్ విక్రమ్ సారాభాయ్ విగ్రహాలను శ్రీ అమిత్ షా ఆవిష్కరించారు.

సంస్థతో అనుసంధానమైన పలువురు ప్రజల నుంచి ఏమీ ఆశించకుండా ఈ సంస్థ 125 సంవత్సరాలు పూర్తి చేసుకుందని శ్రీ అమిత్ షా తన ప్రసంగంలో అన్నారు. సమాజం, సంఘం పటిష్ఠతను అది ప్రతిబింబిస్తుంది. దేశంలోను, ప్రపంచంలోను అంతా వ్యాపించి ఉన్న గుజరాతీ సమాజం ఏ సమాజంతో అయినా మమేకమైపోతూ సేవ చేస్తూ ఉంటుంది. ఢిల్లీలో నివశించే గుజరాతీలు వారి సంస్కృతి, నాగరికతతో అనుసంధానమై ఉండేందుకు సహాయపడుతుంది. దేశ, సమాజ సేవ చేసేలా గుజరాతీలను ఉత్తేజితం చేస్తూ ఉంటుంది అని పేర్కొన్నారు. 125 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ సంస్థతో అనుబంధం గల అందరినీ ఆయన అభినందించారు.

గుజరాతీ సమాజం దానికది ప్రత్యేక ఆమోదనీయత పొందిందని కేంద్ర హోం, సహకార శాఖల మంత్రి అన్నారు. ఢిల్లీలో నివశిస్తున్నప్పటికీ గుజరాతీ సమాజం గుజరాతీ స్వభావాన్ని కొనసాగించడంతో పాటు సంస్కృతి ని పరిరక్షిస్తూ సమాజాన్ని ముందుకు నడిపిస్తుందని ఆయన చెప్పారు. ఢిల్లీలో ప్రతీ ఒక్క సమాజానికి చెందిన ప్రజలు నివశిస్తారంటూ వారి వలెనే గుజరాతీ సమాజం కూడా ఎంతో హుందాగా జీవనం సాగిస్తూ ఉంటారన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కారణంగా భారతదేశ ప్రతిష్ఠ ప్రపంచం అంతటా విస్తరిస్తున్నదని శ్రీ అమిత్ షా తెలిపారు. మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభ్ భాయ్, మొరార్జీ దేశాయ్, శ్రీ నరేంద్ర మోదీ ఈ నలుగురూ ఆధునిక భారత చరిత్రకు ఎంతో సేవ అందించారని ఆయన చెప్పారు. గాంధీజీ కృషి కారణంగా దేశానికి స్వాతంత్ర్యం లభిస్తే సర్దార్ పటేల్ కృషితో భారతదేశం ఐక్యం అయిందని, శ్రీ మొరార్జీ దేశాయ్ కృషితో ప్రజాస్వామ్య పునరుజ్జీవం జరిగిందని ఆయన చెప్పారు. నేడు శ్రీ నరేంద్ర మోదీ కృషి కారణంగా దేశం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపును సాధిస్తోందన్నారు. ఈ నలుగురు గుజరాతీలు దేశానికి ఎంతో సేవ చేశారంటూ వారు దేశానికి గర్వకారణమని చెప్పారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 9 సంవత్సరాల కాలంలో దేశం ఎన్నో విజయాలు సాధించిందని కేంద్ర హోం మంత్రి అన్నారు. 2014 సంవత్సరంలో శ్రీ నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన సమయానికి భారతదేశం ప్రపంచంలో 11వ పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేది. నేడు గత 9 సంవత్సరాల కాలంలో ప్రపంచంలో 5వ స్థానానికి చేరింది అని చెప్పారు. ఐఎంఎఫ్ సహా పలు ఏజెన్సీలు భారతదేశం ఉజ్వల స్థితిలో ఉన్నట్టు చెబుతున్నాయని శ్రీ షా తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తీసుకున్న సర్జికల్ దాడులు, వైమానిక దాడులు వంటి నిర్ణయాత్మక చర్యల కారణంగా ఏ దేశం అయినా భారతదేశం సరిహద్దులను దాటి రాలేదనే సందేశం ప్రపంచానికి ఇచ్చిందని ఆయన చెప్పారు. 130 కోట్ల జనాభా గల సువిశాల దేశంలో కోవిడ్ వ్యాక్సినేషన్ ఎంతో సజావుగా, తేలిగ్గా పూర్తయిందన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అతి పెద్ద మొబైల్ ఉత్పత్తి దేశంగాను, స్టార్టప్ ల విభాగంలో మూడో పెద్ద దేశంగాను, పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో నాలుగో పెద్ద దేశంగాను మారిందని శ్రీ అమిత్ షా తెలిపారు.

ఎలాంటి దౌర్జన్యకర సంఘటనలు లేకుండా జమ్ము కశ్మీర్ లో 370 అధికరణాన్ని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ రద్దు చేయగలిగారని, ఉగ్రవాదాన్ని ఏ విధంగాను సహించని విధానాన్ని అనుసరించారని ఆయన చెప్పారు. ఫలితంగా గత 9 సంవత్సరాల కాలంలో ఎలాంటి పెద్ద ఉగ్రవాద సంఘటన జరగలేదని ఆయన అన్నారు. దేశ అంతర్గత భద్రతను, సరిహద్దుల భద్రతను పటిష్ఠం చేసేందుకు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఎంతో కృషి చేశారని శ్రీ షా తెలిపారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రతీ ఒక్కరికీ చెందిన వ్యక్తి, ప్రతీ ఒక్కరూ ఆయనకు చెందిన వారేనని చెబుతూ ఇది మనందరికీ గర్వకారణమని చెప్పారు.

వాలంటీర్లు నిజమైన సంక్షేమ సేవకులు : మంత్రి రోజా

తిరుపతి, మే19: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా కేంద్రంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించడం అందులో తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, వాలంటీర్లు సేవలు వెలకట్టలేనివి అని, వాలంటీర్లు సంక్షేమ సేవకులని రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ మంత్రి ఆర్.కే రోజా అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ శ్రీనివాస ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కే.వెంకటరమణ రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ.. 15 ఆగష్టు 2019వ తారీఖున ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, వాలంటీర్ల వ్యవస్థను ప్రారంభించారని తెలిపారు. జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, వరుసగా మూడో ఏడాది నిర్వహిస్తున్న వాలంటీర్లకు వందనం సన్మాన కార్యక్రమ నిర్వహణలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని, వారి సేవలు వెల కట్టలేనివని అన్నారు. వాలంటీర్లు అంటే జగనన్న సైనికులు అని, కరోనా సమయంలో కూడా ప్రజలకు ఎంతో విశేష సేవలు చేశారని తెలిపారు. ఇన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్తున్న వాలంటీర్లు నిజమైన సంక్షేమ సేవకులు అని చెప్పవచ్చు అని అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన సూర్యుడు కంటే ముందుగా అవ్వా తాతలకు, అర్హులైన ఇతరులకు వారి ఇళ్ళ ముంగిటకు వెళ్లి పెన్షన్ అందిస్తున్నారని అన్నారు. జగనన్నకు మంచి పేరు తెచ్చేలా మీరు పనిచేస్తున్నారని ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తెచ్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రిది అని, సమసమాజ స్థాపనకు కృషి చేస్తున్న నిజమైన నాయకుడు అన్నారు.

వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర లుగావారినిసత్కరించడం, నగదుప్రోత్సాహకాలుఅందించడం జరుగుతోందని అన్నారు. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్తున్న వాలంటీర్లకు నిజమైన వందనాలు అని తెలుపుతూ, ఇప్పుడు పురస్కారం పొందలేని వాలంటీర్లు పోటీ పడి ఉత్తమ సేవలు అందించి వచ్చే సంవత్సరం పురస్కారం అందుకునేలా కృషి చేయాలని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూప్రపంచవ్యాప్తంగా ఇంతటి మంచి వాలంటీర్ వ్యవస్థ గ్రామ వార్డు సచివాలయం పరిధిలో ఏర్పాటు ఎక్కడా లేనే లేదని, గ్రామంలో ప్రజల ముంగిటకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ ఫలాలు అందించటలో వాలంటీర్లు కృషి చేస్తున్నారని వారి సేవలకు వెలకట్టలేమని అన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కొద్ది మందికే లభిస్తుందని, వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజాసేవలో ఆత్మసంతృప్తి కోసం పనిచేయాలని హితవు తెలిపారు. వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటుతో ఎలాంటి కార్యక్రమానికి సంబంధించిన సమాచారం అయినా గ్రామ వార్డు స్థాయికి అదే రోజు చేరే అవకాశం ఉందని, అంతేకాకుండా దానికి స్పందన కూడా ఒకేరోజులో తెప్పించుకునే అవకాశం ఏర్పడిందని అన్నారు. గ్రామవాలంటీర్ సమాజం పట్ల సేవాభావం కలిగి, తనకు కేటాయించబడిన 50 కుటుంబాలకు ప్రభుత్వ కార్యక్రమాల పట్ల అవగాహన కల్పిస్తూ, సంక్షేమ పథకాల సమాచారాన్ని, వాటి ప్రయోజనాలను ప్రజల ఇంటి ముంగిట అందిస్తూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు గ్రామ సెక్రెటేరియట్ నందలి వివిధ శాఖల ప్రతినిధులకు చేరవేస్తూ, ఆయా సమస్యల పరిష్కారానికి అవసరమైన సేవలను సమర్థవంతంగా అందించే స్వచ్ఛంద సేవకుడే "గ్రామ వాలంటీర్." అని తెలిపారు.

తిరుపతి మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా వాలంటీర్ల ఏర్పాటుతో గ్రామ, వార్డు ప్రాంతాలలో పరిపాలన మరింత సులువు అయిందని, వాలంటీర్ల సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. ఈకార్యక్రమంలో ముందుగా వాలంటీర్లు వారు చేస్తున్న సేవల అనుభవాలను పంచుకున్నారు. గౌ. సి ఎం ప్రసంగం ప్రత్యక్ష ప్రసారం అందరూ వీక్షించారు. జిల్లాలో సేవామిత్రకు10751 ,సేవరత్నకు 215, సేవా వజ్ర కు 35 మొత్తం 11001 మంది వాలంటీర్లు వారు అందించిన ఉత్తమ సేవలకు గాను సత్కారాలు పొందనున్నారని, అందులో నేడు జిల్లా స్థాయిలో కొంత మందికి సేవ మిత్ర, రత్న , వజ్ర సన్మానాలు పురస్కారాలు అందచేస్తున్నామని, నియోజక వర్గ పరిధిలోని మండలాల్లో, వార్డు స్థాయిలలో పది రోజుల పాటు ఈ వేడుకల కార్యక్రమాలుకొనసాగుతాయని తెలిపారు.

వాలంటీర్లకు వందనం అర్హతలు ఇతర వివరాలు

జిల్లాలోని 33 మండలాలు, 6 మున్సిపాలిటీలు,1 మున్సిపల్ కార్పొరేషన్ కలిగిన తిరుపతి జిల్లా నందు 691 గ్రామ వార్డు సచివాలయాలలో మమేకమై 12345 మంది వాలంటీర్లు సేవలందిస్తున్నారు. సేవ వజ్ర పొందిన వారికి రూ.30 వేల నగదు బహుమతి సర్టిఫికెట్, శాలువా బ్యాడ్జి మెడల్ అందజేయడం జరుగుతుంది. నియోజకవర్గానికి 5 మంది ఎంపికసేవ రత్న పొందిన వారికి 20వేల రూపాయల నగదు బహుమతి సర్టిఫికెట్ శాలువా బాజీమెడల్అందజేయబడుతుంది. మండలానికి ? 5 మునిసిపాలిటీకి ? 10 మంది ఎంపికసేవ మిత్ర- ఒక సంవత్సరం ఎలాంటి ఫిర్యాదులు లేకుండా పనిచేసి పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరు అర్హులు. వీరికి పదివేల రూపాయల నగదు బహుమతి సర్టిఫికెట్ శాలువా బ్యాడ్జి అందజేయబడుతుంది.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ సునీత, డి.ఎల్.పి.వోలు సుశీల దేవి, వాణి, ఆదిశేష రెడ్డి, కోఆప్షన్ సభ్యులు రుద్రరాజు కార్పొరేటర్లు ఎస్ .కే. బాబు. ఆంజనేయులుసచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్‌మేళాకు విశేష స్పందన

- ఇప్పటికే 14 వేల మంది నిరుద్యోగులు ఆయా కంపెనీల్లో ఉద్యోగాల కోసం పేర్లు నమోదు చేసుకున్న యువత

- 140 కంపెనీలలో 8,150 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్

ఖమ్మం, మే19: (నేటినిజం ప్రతినిధి): పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్‌మేళాకు విశేష స్పందన లభిస్తుందని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ అన్నారు.

నిరుద్యోగ యువతకు ప్రవేటు,కార్పొరేట్ కంపెనీలో ఉపాధి కల్పించే లక్ష్యంగా నిర్వహించే మెగా జాబ్ మేళా వివరాలు వెల్లడించేందుకు పోలీస్ కమిషనర్ శుక్రవారం విలేకర్ల సమావేశం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ఈనెల 21 నగరంలోని ఎస్బిఐటి ఇంజనీరింగ్ కాలేజీలో జరిగే జాబ్ మేళాకు జిల్లావ్యాప్తంగా 14 వేల మంది నిరుద్యోగులు ఆయా కంపెనీల్లో ఉద్యోగాల కోసం పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. విద్యార్హతలకు అనుగుణంగా 140 కంపెనీలలో 8,150 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వివిధ కంపెనీలు ముందుకు వచ్చినట్లు పెర్కొన్నారు. సుమారు 15 వేల మంది పైగా జిల్లా నలుమూలల నుంచి ఉద్యోగార్థులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి పలు ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నారని తెలిపారు. పదో తరగతి వారి దగ్గర నుంచి డిగ్రీ, పీజీ వరకు చదివిన వారికి కూడా ఉద్యోగ, ఉపాధి కల్పించనున్నారని తెలిపారు. ఎంపికైనవారికి రూ. 10 వేల నుంచి రూ.80 వేల వరకు జీతాలు వచ్చే అవకాశం ఉందని,సాఫ్ట్, కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్నవారికి అధిక శాలరీ ఆఫర్ చేసేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఫార్మా, మెడికల్, ఐటీ కంపెనీలతో పాటు బ్యాంకింగ్, సర్వీసెస్, ఎడ్యుకేషన్ రంగాల్లో టెలికాలర్స్ నుంచి మల్టీ నేషనల్ కంపెనీల వరకు ఈ జాబేళాలో పాల్గొనేలా ఆయా కంపెనీలను ముందుకు వచ్చాయని అన్నారు. ఇంత భారీస్థాయిలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కంపెనీలు ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు ముందులు రాలేదని, కావున నిరుద్యోగ యువత తన భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని ఈ అవకాశాన్ని సద్వినియో గం చేసుకొవాలని సూచించారు. యువత ఉద్యోగ, ఉపాధి పొందాలనే లక్ష్యంగా హోంగార్డు ఆఫీసర్ నుండి పోలీస్ అధికారుల వరకు గ్రామీణ ప్రాంతాలలో సైతం విస్తృతంగా ప్రచారం చేస్తూ..ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారని వారందరినీ పోలీస్ కమిషనర్ అభినందించారు. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారే కాకుండా నేరుగా హజరై రిజిస్ట్రేషన్ చేసుకోవ చ్చిన పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలోని నిరుద్యోగ యువత ఆయా పోలీస్ స్టేషన్లలో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని యువత కూడా జాబ్ మేళాలో పాల్గొనవచ్చని పోలీస్ కమిషనర్ ఈ సందర్భంగా తెలిపారు. అనేక కంపెనీలు వస్తున్నందున కనీసం 10 రెస్యూమ్ ఫైల్స్ తయారు చేసుకుని రాగలరని అభ్యర్థులకు మనవి చేశారు. మీడియా ద్వారా జాబ్ మేళా అవకాశాన్ని సమాజానికి తెలియజేసి అర్హులైన యువత మరింత ప్రోత్సహించాలని మీడియా వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్ర బోస్, ఏసీపీలు గణేష్, భస్వారెడ్డి, రామోజీ రమేష్, రహెమాన్, ప్రసన్న కుమార్, వేంకటేశ్వర్లు, వెంకట స్వామి, సిఐ తుమ్మ గోపి పాల్గొన్నారు.

నకిలీ విత్తన రహిత జిల్లాగా రూపొందించాలి-జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్.

సంగారెడ్డి, మే 19 (నేటి నిజం ప్రతినిధి)జిల్లాను నకిలీ విత్తన రహిత జిల్లాగా రూపొందించాలని, అందుకు విత్తన డీలర్లు జిల్లా యంత్రాంగానికి రైతులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వ్యవసాయ అధికారులు ,విత్తన ఎరువులు, పురుగుమందుల డీలర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి రైతుల శ్రేయస్సుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, రైతులకు ఎలాంటి నష్టం జరిగినా ప్రభుత్వం సహించబోదన్నారు. జిల్లాలో నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఉండరాదని స్పష్టం చేశారు. చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశామని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఎక్కడినుండి కూడా అనాథరైజ్ విత్తనాలు, పురుగు మందులు రాకూడదని, అమ్మ కూడదన్నారు.

రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి మోసపోకుండా అవగాహన కల్పించాలన్నారు.

వ్యవసాయ విస్తరణ అధికారులు (ఎఐ) ధ్రువీకరించిన విత్తనాలు మాత్రమే కొనేలా చూడాలని సూచించారు. కల్తీ విత్తనాలు లేకుండా నాణ్యమైన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.

నకిలీ విత్తనాల చలామణిని ఏవోలు, ఏ ఈ ఓ లు పోలీస్ శాఖ అధికారుల కోఆర్డినేషన్

ఇంటర్ నేషనల్మ్యూజియమ్ ఎక్స్ పో 2023 ను ప్రారంభించిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మే19:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు న న్యూ ఢిల్లీ లోని ప్రగతి మైదాన్ లో 'ఇంటర్ నేషనల్ మ్యూజియమ్ ఎక్స్ పో 2023' ను ప్రారంభించారు. నార్త్ బ్లాకు లో మరియు సౌత్ బ్లాకు లో త్వరలో తయారు కానున్న నేషనల్ మ్యూజియమ్ గుండా ఒక వర్చువల్ వాక్ ద్రూ ను కూడా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భం లో ఏర్పాటు చేసిన టెక్నో మేళా, కన్జర్వేషన్ లేబ్ మరియు ఎగ్జిబిషన్ లలో ప్రధాన మంత్రి కలియదిరిగారు. ఆజాదీ కా అ మృత్ మహోత్సవ్ లో భాగం గా 47 వ ఇంటర్ నేషనల్ మ్యూజియమ్ డే సందర్భం లో ఈ సంవత్సరపు ఇంటర్ నేషనల్ మ్యూజియమ్ ఎక్స్ పో ను 'మ్యూజియమ్స్, సస్టెయినబిలిటి ఎండ్ వెల్ బీయింగ్' ఇతివృత్తం గా నిర్వహించడం జరుగుతోంది.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, ఇంటర్ నేషనల్ మ్యూజియమ్ డే సందర్భం లో ప్రతి ఒక్కరి కి అభినందనల ను వ్యక్తం చేశారు. ఈ సందర్భం యొక్క ప్రాధాన్యాన్ని ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటిస్తూ, భారతదేశం స్వాతంత్ర్యం యొక్క అమృత్ మహోత్సవాన్ని సంబురం గా జరుపుకొంటూ ఉండగా, ఇంటర్ నేషనల్ మ్యూజియమ్ ఎక్స్ పో కార్యక్రమం వల్ల సాంకేతిక విజ్ఞానం కలబోత తో చరిత్ర లోని వేరు వేరు అధ్యాయాలు ప్రాణం పోసుకొంటున్నాయి అని అభివర్ణించారు. మనం ఒక మ్యూజియమ్ లోకి అడుగు పెట్టినప్పుడు మనం గత కాలం తో అనుబంధాన్ని ఏర్పరచుకొంటామని, మరి మ్యూజియమ్ తథ్యాన్ని, ఇంకా రుజువు తో ముడిపడ్డ వాస్తవాన్ని కళ్లకు కడుతుంది; అంతేకాదు, భవిష్యత్తు పట్ల ఒక కర్తవ్య భావన ను రేకెత్తిస్తుంది అని ఆయన అన్నారు. ఈ నాటి 'సస్టెయినబిలిటి ఎండ్ వెల్ బీయింగ్' అనే ఇతివృత్తం నేటి కాల వు ప్రపంచం యొక్క ప్రాథమ్యాల ను ప్రముఖం గా చాటుతుందని మరియు ఈ కార్యక్రమాన్ని మరింత ప్రాసంగికం గా మలుస్తోందని ఆయన అన్నారు. నేటి ప్రయాస లు యువ తరాని కి వారి యొక్క వారసత్వం గురించి చక్కటి పరిచయాన్ని ఇవ్వగలుగుతాయన్న ఆశ ను ప్రధాన మంత్రి వెలిబుచ్చారు.

ఈ రోజు న నిర్వహిస్తున్న కార్యక్రమాని కంటే ముందు తాను మ్యూజియమ్ ను సందర్శించిన సంగతి ని కూడా ప్రధాన మంత్రి ప్రస్తావించారు. సందర్శకుల మనసు ను పెద్ద ఎత్తున ప్రభావితం చేయగలిగే రీతి లో ప్రణాళిక పరమైనటువంటి మరియు ఆచరణ పరమైనటువంటి ప్రయాస లు సాగాయి అంటూ ఆయన ప్రశంస ను వ్యక్తం చేశారు. ఈ రోజు న జరుగుతున్నటువంటి ఈ యొక్క కార్యక్రమం భారతదేశం లో మ్యూజియమ్ ల జగతి లో ఒక పెద్ద మేలు మలుపు అవుతుంది అన్న విశ్వాసాన్ని ప్రధాన మంత్రి వ్యక్తం చేశారు.

వందల సంవత్సరాల పాటు చెక్కుచెదరకుండా ఉన్నటువంటి ఈ దేశం యొక్క వారసత్వం లో చాలా భాగం బానిసత్వం కాలం లో ధ్వంసం అయిపోయింది, అప్పట్లో పురాతనమైనటువంటి చేతిరాత పుస్తకాల ను మరియు పుస్తకాలయాల ను తగులబెట్టడం జరిగింది అని ప్రధాన మంత్రి చెప్తూ, ఇది భారతదేశానికొక్కదానికే కాక యావత్తు ప్రపంచానికి వాటిల్లిన నష్టం అని స్పష్టంచేశారు. ఏనాడో కోల్పోయిన ఈ గడ్డ యొక్క వారసత్వాన్ని పునరుద్ధరించే మరియు పరిరక్షించే దిశ లో స్వాతంత్ర్యం అనంతరం ఎటువంటి ప్రయత్నాలు జరగక పోవడం విచారకరం అని ఆయన అంటూ, పౌరుల లో అవగాహన లోపం మరింత తీవ్రమైనటువంటి ప్రభావాన్ని చూపిందన్నారు. ఆజాదీ కా అమృత్ కాల్ లో దేశం 'పాంచ్ ప్రణ్' లేదా ఐదు సంకల్పాల ను తీసుకోవడాన్ని ప్రధాన మంత్రి గుర్తు కు తీసుకు వస్తూ, మన వారసత్వాన్ని చూసుకొని మనం గర్వపడాలి అన్నారు. దేశం తాలూక ఒక నవీనమైన సాంస్కృతిక వారసత్వాన్ని దిద్ది తీర్చడం జరుగుతోందని ఆయన నొక్కిపలికారు. ఈ ప్రయాసల లో, స్వాతంత్ర్యం కోసం భారతదేశం సలిపిన పోరాటం తో పాటు గా దేశం యొక్క వేల సంవత్సరాల నాటి ప్రాచీన వారసత్వాన్ని కూడా ఏ వ్యక్తి అయినా గమనించవచ్చును అని ఆయన అన్నారు. ప్రతి రాష్ట్రం యొక్కయు మరియు సమాజం లోని ప్రతి సెగ్మెంట్ యొక్కయు వారసత్వం తో పాటు స్థానిక మ్యూజియమ్ లను , గ్రామ ప్రాంతాల మ్యూజియమ్ లను పరిరక్షించడం కోసం ఒక ప్రత్యేక ప్రచార ఉద్యమాన్ని ప్రభుత్వం నడుపుతోందని ఆయన తెలియజేశారు. భారతదేశం లో ఆదివాసి సముదాయాలు స్వాతంత్ర్య సమరానికి అందజేసినటువంటి తోడ్పాటుల కు శాశ్వతత్వాన్ని సంతరింపచేసేందుకు పది ప్రత్యేకమైన మ్యూజియమ్ లను అభివృద్ధి పరచే పని జరుగుతోంది, ఈ కార్యం ఆదివాసి భిన్నత్వం తాలూకు దృష్టి కోణాన్ని అందించడానికి ప్రపంచం లోని అత్యంత విశిష్టం అయినటువంటి కార్యక్రమాల లో ఒకటి గా ఉండగలదు అని ఆయన వివరించారు. భారత భూమి యొక్క వారసత్వాన్ని కాపాడేందుకు సంబంధించిన ఉదాహరణల ను ప్రధాన మంత్రి చెప్తూ, దాండి వధ్ ను గురించి ప్రస్తావించారు. ఆ మార్గం గుండా మహాత్మ గాంధీ తన ఉప్పు సత్యాగ్రహం సమయం లో పాదయాత్ర ను చేపట్టారు మరి ఆయన ఉప్పు చట్టాన్ని ఉల్లంఘించిన ప్రదేశం లో స్మారకచిహ్నాన్ని నిర్మించడం జరిగిందని పేర్కొన్నారు. డాక్టర్ శ్రీ బి.ఆర్. ఆమ్బేడ్ కర్ యొక్క మహాపరినిర్వాణ స్థలం అయినటువంటి దిల్లీ లోని 5, అలీపూర్ రోడ్ లో ఆ ప్రదేశాన్ని ఒక జాతీయ స్మారకం గా పునరభివృద్ధి పరచడాన్ని గురించి కూడా ఆయన ప్రస్తావించారు. దీనితో పాటు గా, శ్రీ ఆమ్బేడ్ కర్ జీవనం తో సంబంధం కలిగివున్నటువంటి పాంచ్ తీర్థ్ ను అభివృద్ధి పరచడం జరిగిందన్నారు. వాటి లో శ్రీ ఆమ్బేడ్ కర్ పుట్టిన మవూ, ఆయన జీవించినటువంటి లండన్, ఆయన జీవన యాత్ర లో తొలి అడుగుల ను వేసినటువంటి నాగ్ పుర్, ఇంకా ఆయన సమాధి ఈనాటికీ నెలకొన్నటువంటి ముంబయి లోని చైత్య భూమి లు ఉన్నట్టు వివరించారు. సర్ దార్ పటేల్ గారి ఏకతా విగ్రహం వద్ద గల ఒక మ్యూజియమ్, పంజాబ్ లోని జలియాంవాలా బాగ్, గుజరాత్ లోని గోవింద్ గురు జీ యొక్క స్మారకం, వారాణసీ లోని మన్మహల్ మ్యూజియమ్ మరియు గోవా లో ఉన్న మ్యూజియమ్ ఆఫ్ క్రిస్టియన్ ఆర్ట్ ల తాలూకు ఉదాహరణల ను కూడా ఆయన పేర్కొన్నారు. దేశ పూర్వ ప్రధానుల జీవన ప్రస్థానం మరియు సేవల కు అంకితం చేసినటువంటి దిల్లీ లోని ప్రధాన్ మంత్రి సంగ్రహాలయ్ ను కూడా ఆయన జ్ఞప్తి కి తీసుకు వచ్చి ఆ మ్యూజియమ్ ను ఒక సారి చూడాలంటూ అతిథుల కు విజ్ఞప్తి చేశారు.

ఏ దేశమైనా స్వీయ వారసత్వ పరిరక్షణకు నడుంబిగిస్తే ప్రపంచ లోని ఇతర దేశాలతోనూ సాన్నిహిత్యం ఏర్పడుతుందని ప్రధానమంత్రి అన్నారు. ఈ మేరకు బుద్ధ భగవానుని పవిత్ర చారిత్రక అవశేషాలను తరతరాలుగా భద్రపరచడాన్ని, వాటిద్వారా ప్రపంచవ్యాప్తంగా గల ఆయన అనుయాయులు ఏకం కావడాన్ని ఈ సందర్భంగా ఆయన ఉదాహరించారు. ఈ నేపథ్యంలో గత బుద్ధ పూర్ణిమనాడు మంగోలియాకు నాలుగు పవిత్ర బౌద్ధ అవశేషాలను పంపగా, శ్రీలంక నుంచి ఖుషీనగర్‌కు పవిత్ర అవశేషాలు రావడాన్ని ప్రస్తావించారు. అదేవిధంగా గోవాలోని సెయింట్ కేతేవన్ వారసత్వం భారతదేశంలో సురక్షితంగా ఉందని, దీనికి సంబంధించిన పురాతన అవశేషాలను జార్జియాకు పంపినప్పుడు ఆ దేశంలో పెల్లుబికిన ఆనందోత్సాహాలను గుర్తుచేశారు. ఈ తరహాలోనే ''మన వారసత్వం ప్రపంచ ఏకీకరణకు నాంది పలుకుతుంది'' అని ప్రధాని ప్రకటించారు.

భవిష్యత్తరాల కోసం వనరుల పరిరక్షణలో ప్రదర్శనశాలలు చురుగ్గా పాలుపంచుకోవాలని ప్రధాని సూచించారు. భూగోళం ఎదుర్కొన్న అనేక విపత్తుల సంకేతాలను ఇవి పరిరక్షించి, ప్రదర్శించగలవని, అదే సమయంలో మారుతున్న భూగోళ స్వరూపాన్ని కూడా ప్రస్ఫుటం చేయగలవని ఆయన వివరించారు. ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన పాకశాస్త్ర విభాగం గురించి మాట్లాడుతూ- భారతదేశం కృషితో ఆయుర్వేదం, శ్రీ అన్న చిరుధాన్యాల ప్రాచుర్యం ఇనుమడించడాన్ని ప్రధానమంత్రి ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో శ్రీ అన్న సహా ఇతర ఆహారధాన్యాల చరిత్రను తెలిపే ప్రదర్శనశాలల ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

చారిత్రక ప్రాధాన్యమున్న అంశాల పరిరక్షణ దేశానికి ఒక అలవాటుగా మారితే ఇవన్నీ సాధ్యమేనని ప్రధానమంత్రి అన్నారు. ఇదెలా సాధ్యం కాగలదో విశదీకరిస్తూ- దేశవ్యాప్తంగా ప్రతి కుటుంబం తమ కుటుంబ ప్రదర్శనశాల వంటి ఏర్పాటుతో తమ చరిత్రను భద్రపరచుకోవాలని సూచించారు. నేటి సర్వసాధారణ అంశాలే రేపటి తరానికి భావోద్వేగ సంపద కాగలవని పేర్కొన్నారు. అదేవిధంగా పాఠశాలలు, ఇతర సంస్థలు తమ సొంత ప్రదర్శనశాలలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇదే బాటలో నగరాలు నగర ప్రదర్శనశాలలను రూపొందించుకోవాలని సలహా ఇచ్చారు. ఇవన్నీ కలగలిస్తే రాబోయే తరాలకు భారీ చారిత్రక సంపద సమకూరుతుందని స్పష్టం చేశారు. ప్రదర్శనశాలలు యువతకు ఉపాధి అవకాశాలుగా మారుతున్నాయని పేర్కొన్నారు. అయితే, ఈ యువతరాన్ని మనం మ్యూజియం కార్మికులుగా కాకుండా ప్రపంచ సాంస్కృతిక కార్యాచరణకు మాధ్యమంగా మారగల చరిత్ర, వాస్తుశిల్పం వంటి అంశాలతో ముడిపడినదిగా పరిగణించాలని ఆయన సూచించారు. దేశ వారసత్వాన్ని విదేశాలకు చేరువ చేయడంలో, వారి గతానుభవాలను స్వీకరించడంలో ఈ యువతరం అత్యంత ప్రభావవంతమైనది కాగలదని ఆయన అన్నారు.

కళాఖండాల దొంగరవాణా, అపహరణకు గురైనవాటి స్వాధీనం వంటి సమష్టి సవాళ్లను ప్రధానమంత్రి ప్రస్తావించారు. భారతదేశం వంటి ప్రాచీన సంస్కృతులుగల పలు దేశాలు వందల ఏళ్లుగా ఈ సమస్యతో పోరాడుతున్నాయన్నారు. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత దేశంలోని అనేక కళాఖండాలు అనైతికంగా సరిహద్దులు దాటించబడ్డాయని, ఇలాంటి నేరాల నిరోధానికి మనమంతా కలసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలో భారత ప్రతిష్ఠ ఇనుమడిస్తున్న నేపథ్యంలో వివిధ దేశాలు తమవద్దగల భారత వారసత్వ చిహ్నాలైన కళాఖండాలను, ఇతర వస్తువులను వాపసు చేయడంపై ఆయన హర్షం వెలిబుచ్చారు. ఈ విధంగా అపహరణకు గురైన అనేక కళాఖండాలు తిరిగి మన దేశానికి చేరాయంటూ ప్రధాని కొన్ని ఉదాహరణలిచ్చారు. ఈ మేరకు బనారస్‌లోని అన్నపూర్ణ మాత, గుజరాత్‌లోని మహిషాసుర మర్దిని ప్రతిమలు, చోళుల కాలంనాటి నటరాజ విగ్రహాలు, గురు హరగోవింద్ సింగ్ పేరిటగల కరవాలం వంటివి మాతృభూమికి చేరాయని వివరించారు.

మొత్తంమీద గడచిన తొమ్మిదేళ్లలో విదేశాల నుంచి 240దాకా కళాఖండాలను వెనక్కు తెచ్చామని ప్రధాని వెల్లడించారు. అయితే, స్వాతంత్రం వచ్చిన తర్వాత పలు దశాబ్దాల వ్యవధిలో తిరిగి తెచ్చిన కళాఖండాలు 20 మాత్రమేనని ఆయన గుర్తుచేశారు. ఇక దేశం నుంచి కళాఖండాల దొంగరవాణా కూడా ఈ 9 సంవత్సరాల్లో గణనీయంగా తగ్గుముఖం పట్టినట్లు ప్రధాని చెప్పారు. దీనికి సంబంధించి వివిధ దేశాల మధ్య సహకారం మరింత పెంచుకోవాల్సి ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా గల కళాభిమానులు... ముఖ్యంగా ప్రదర్శనశాలలతో అనుబంధంగల వారు ఈ దిశగా కృషి చేయాలని శ్రీ మోదీ కోరారు. ''ఏ దేశంలోని మ్యూజియంలోనైనా అనైతికంగా చేరిన విదేశీ కళాఖండాలు ఉండకూడదు. ప్రదర్శనశాలలన్నీ ఈ నైతిక నిబద్ధతను సంప్రదాయంగా మార్చుకోవాలి" అని ప్రధాని సూచించారు. "మనం మన వారసత్వాన్ని పరిరక్షించుకుందాం... అదే సమయంలో కొత్త వారసత్వాన్ని కూడా సృష్టిద్దాం" అని ప్రధాని తన ప్రసంగం ముగించారు.

కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి, సహాయ మంత్రులు శ్రీ అర్జున్ రామ్ మేఘ్‌వాల్, శ్రీమతి మీనాక్షి లేఖితోపాటు లౌవ్రే అబుధాబి డైరెక్టర్ శ్రీ మాన్యుల్ రబాటే తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్వాతంత్ర్య అమృత మహోత్సవాల్లో భాగంగా ఇవాళ 47వ అంతర్జాతీయ ప్రదర్శనశాలల దినోత్సవం (ఐఎండి) నేపథ్యంలో ''ప్రదర్శనశాలలు- సుస్థిరత.. శ్రేయస్సు" ఇతివృత్తంగా అంతర్జాతీయ మ్యూజియంల ప్రదర్శన నిర్వహించారు. ప్రదర్శనశాలలపై సంబంధిత నిపుణుల మధ్య సమగ్ర సంప్రదింపులకు వీలుగా ఇది రూపొందించబడింది. భారత సాంస్కృతిక దౌత్యంలో కీలక పాత్ర పోషించే సాంస్కృతిక కేంద్రాలుగా ప్రదర్శనశాలలు అభివృద్ధి చెందడానికి ఈ కార్యక్రమం వీలు కల్పిస్తుంది. ఈ సందర్భంగా త్వరలో ఏర్పాటు కాబోయే జాతీయ మ్యూజియం సంబంధిత వర్చువల్ నడకదారి ప్రదర్శనను ప్రధాని కార్యాలయం సహా ఇతర మంత్రిత్వ శాఖల కార్యాలయాలు పనిచేసే ఉత్తర-దక్షిణ భవన సముదాయాల మధ్య ప్రధాని ప్రారంభించారు. భారత వర్తమాన రూపకల్పనలలో తమవంతు పాత్ర పోషించిన గతకాలపు చారిత్రక సంఘటనలు, వ్యక్తిత్వాలు, ఆలోచనలు, విజయాలను ప్రముఖంగా చూపడానికి, ప్రదర్శించడానికి చేస్తున్న సమగ్ర ప్రయత్నాల్లో భాగంగానే ఈ జాతీయ మ్యూజియం సిద్ధమవుతోంది.

ఈ అంతర్జాతీయ మ్యూజియం ప్రదర్శన చిహ్నమైన గ్రాఫిక్ చిత్ర సంగ్రహం ''ఎ డే ఎట్ ది మ్యూజియం"తోపాటు 'ది డైరెక్టరీ ఆఫ్ మ్యూజియమ్స్, ది పాకెట్ మ్యాప్ ఆఫ్ కర్తవ్య పథ్, మ్యూజియం కార్డు'లను ప్రధానమంత్రి ఆవిష్కరించారు. ఈ గ్రాఫిక్ చిత్ర సంగ్రహం 'డ్యాన్సింగ్ గాళ్' రూపాన్నీ సమకాలీకరిస్తూ చెన్నై కళాశైలిలో కొయ్యతో రూపొందించబడింది. ఇది జాతీయ మ్యూజియాన్ని సందర్శించే బాలల బృందం గురించి వివరిస్తుంది. ఇక్కడ వారు మ్యూజియంల ద్వారా లభించే వివిధ భవిష్యత్ అవకాశాల గురించి తెలుసుకుంటారు. ఇక 'డైరెక్టరీ ఆఫ్ ఇండియన్ మ్యూజియమ్స్' అనేది భారతీయ ప్రదర్శనశాలల సమగ్ర అధ్యయనం. అలాగే కర్తవ్య పథం పాకెట్ మ్యాప్ వివిధ సాంస్కృతిక ప్రదేశాలు, సంస్థలను ప్రముఖంగా చూపుతుంది. అంతేకాకుండా చారిత్రక మార్గాల చరిత్ర జాడలను కూడా వివరిస్తుంది. అలాగే 75 మ్యూజియం కార్డులు దేశంలోని చారిత్రక ప్రదర్శనశాలల ముఖద్వారాల చిత్రాలతో రూపొందించబడ్డాయి. ఇవి అన్ని వయసుల వారికీ ప్రదర్శనశాలలను పరిచయంచేసేలా వినూత్న రీతిలో తయారయ్యాయి. ప్రతి కార్డులోనూ ఆయా ప్రదర్శనశాలల సంక్షిప్త సమాచారం ఉంటుంది. వివిధ దేశాల్లోని సాంస్కృతిక కేంద్రాలు, ప్రదర్శనశాలల నుంచి ప్రతినిధులు పెద్దసంఖ్యలో ఈ అంతర్జాతీయ మ్యూజియం ప్రదర్శనకు హాజరు కావడం విశేషం.

రానున్న ఎన్నికల్లో 175 స్థానాలు మావే : మంత్రి రోజా

తిరుపతి, మే19: అమరావతి భూములను నిరుపేదలకు అందించడానికి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాజకీయం చేస్తున్నాడని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా తెలిపారు. శుక్రవారం ఆమె ఎన్వీ యూనివర్సిటీ శ్రీనివాస్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన వాలంటీర్ల సేవా వందన కార్యక్రమం అనంతరం ఆమె ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఆర్కే రోజా మాట్లాడుతూ.. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కూడా వైఎస్ఆర్ సీపీకి 175 స్థానాలు గెలుచుకుని తీరుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. వాలంటీర్ వ్యవస్థను జనం మెచ్చుకుంటే చంద్రబాబు మాత్రమే రాజకీయం చేస్తున్నారని వివరించారు. వాల్ ఇంటర్ వ్యవస్థలో సరికొత్త మార్పును తీసుకుని వచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. గతంలో టీడీపీ జన్మభూమి కమిటీలు లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉండేదని గుర్తు చేశారు. నిరుపేదలకు ఇచ్చే స్థానాలను సమాధులతో పోల్చడం ఏమిటని తెలిపారు. నిరుపేదల జీవితాలు బాగుపడటం చంద్రబాబుకు ఇష్టం లేదన్నారు. అమరావతి భూములను నిరుపేదలకు అందించడానికి చంద్రబాబు రాజకీయం చేయడం ఆయన దిగజారుడు రాజకీయమన్నారు.

కాజీపేటలో దారుణం.. వీధి కుక్కల దాడిలో ఆరేళ్ల బాలుడి మృతి..

వరంగల్, మే19: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని కాజీపేటలో దారుణ సంఘటన చోటుచేసుకుంది. కాజీపేట రైల్వే ఆవరణలోని నూతన చిల్డ్రన్ పార్క్ వద్ద ఆరు సంవత్సరాల బాలునిపై వీధి కుక్కలు దాడి చేసి గాయపరిచాయి. వీధి కుక్క ఆ బాలుడి మెడను పట్టుకోవడంతో గాయపడి రక్తస్రావమై చిన్నారి విలవిలాడి పోయాడు. బతుకు దెరువు కోసమై ఉత్తరప్రదేశ్ కు చెందిన చోటు కుటుంబం వరంగల్ కు వచ్చింది. కాజీపేట రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో రోడ్లపైనే ఉంటూ, వీధుల్లో చేతి ఉంగరాలు అమ్ముతూ జీవనం సాగిస్తున్నారు. కుక్క కాటుకు మృత్యువాత పడ్డ అన్నను లేవమంటూ చిన్నారి చేస్తున్న రోదనలు చూపరుల కంటతడి పెట్టించాయి.

బతుకు దెరువు కోసం వచ్చి కన్న కొడుకును పోగొట్టుకున్న వలస జీవి చోటు వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే దజాస్యామ్ వినయ్ భాస్కర్ కాళ్లపై పడి కన్నీరు మున్నీరుగా రోధించారు. సర్కార్ పక్షాన సహాయం చేస్తామని వినయ్ భాస్కర్ హామీ ఇచ్చారు. వైద్యం కోసం ప్రయత్నించే క్రమంలోనే అప్పటి వరకు కళ్ల ముందు ఆడుకొన్న బాలుడు మృతి చెందాడు. మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం, బాధ్యత రాహిత్యం కారణంగానే అభంశుభం తెలియని ఆరేళ్ల బాలుడు కన్నుమూశాడని స్థానికులు దుమ్మెత్తి పోస్తున్నారు. వరంగల్ లో కుక్కల స్వైర విహారం చేస్తూ, నగరంలో హల్ చల్ చేస్తున్న బల్దియా అధికారులు ఏం చేస్తున్నారని నగర వాసులు నిలదీస్తున్నారు. ఇప్పటి నుండైన చిన్నారులను ఒంటరిగా బయటకు వెళ్లకుండా చేసుకోవడంతో పాటు, శునకాలు సంచరించే ప్రాంతాలకు వెళ్లకుండా చూసుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

మోడీ విజన్‌లో భాగమే శాఖ మార్పు - కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు..

న్యూఢిల్లీ, మే19: న్యాయ శాఖ నుంచి కొత్త శాఖకు తనను మార్చడం అన్నది శిక్ష విధించడం కాదన్నారు. ప్రభుత్వం ప్రణాళిక మేరకే ఇది చేసినట్టు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు.. చెప్పారు. "ప్రతిపక్షం నన్ను తప్పకుండా విమర్శిస్తుంది. నాకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు మాట్లాడడం కొత్తేమీ కాదు. నన్ను మార్చడం అన్నది శిక్షించడం కాదు. ఇది ప్రభుత్వ ప్రణాళిక. ప్రధాని మోడీ దార్శనికత"అని రిజిజు స్పష్టం చేశారు.

కాగా,మరోవైపు న్యాయ శాఖ బాధ్యతల నుంచి వైదొలిగిన రిజిజు ఇంతకాలం తనకు సహాయ, సహకారాలు అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు ట్విట్టర్ లో పోస్ట్ పెట్టారు. "ప్రధాని మోడీ మార్గదర్శకంలో కేంద్ర న్యాయ మంత్రిగా పనిచేయడం ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నాను. దేశ పౌరులకు న్యాయ సేవలను సులభంగా అందించడంలో సహాయం చేసిన గౌరవ భారత ప్రధాన న్యాయమూర్తి చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, అన్ని హైకోర్టుల చీఫ్ జస్టిస్ లు, జడ్జ్ లు, న్యాయవాదులు, న్యాయాధికారులు అందరికీ ధన్యవాదాలు. గౌరవ ప్రధానమంత్రి నరేంద్రమోడీజీ విజన్ కు అనుగుణంగా ఎర్త్ సైన్స్ శాఖలోనూ అంతే ఉత్సాహంగా పనిచేస్తాను. వినయపూర్వకమైన బీజేపీ కార్యకర్తగా ఉంటాను" అని రిజిజు ప్రకటించారు. ఇది ఇలా ఉంటే రెండేళ్లుగా కేంద్ర న్యాయ శాఖ మంత్రిగా ఉన్న రిజిజును ఆ శాఖ నుంచి గురువారం తొలగించి అర్జున్ రామ్ మేఘ్వాల్ కు ఆ బాధ్యతలు కట్టబెట్టడం తెలిసిందే. అరుణాచల్ ప్రదేశ్ ఎంపీ కిరణ్ రిజిజుకు ఎర్త్ సైన్సెస్ శాఖ బాధ్యతలు కేటాయించారు

సాగర్ పరిక్రమ యాత్ర ఫేజ్-5ను ప్రారంభించిన కేంద్ర మత్స్య, పశుసంవర్ధక & పాడి పరిశ్రమ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా

న్యూఢిల్లీ, మే19:కేంద్ర మత్స్య, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా మహారాష్ట్రలోని రాయగఢ్‌లోని కరంజాలో సాగర్ పరిక్రమ యాత్ర ఫేజ్-5ను నిన్న ప్రారంభించారు. సాగర్ పరిక్రమ యాత్ర ఫేజ్-5 గేట్‌వే ఆఫ్ ఇండియా, కరంజా (రాయ్‌గఢ్ జిల్లా), మిర్కర్‌వాడ (రత్నగిరి జిల్లా), దేవ్‌గాడ్ (సింధుదుర్గ్ జిల్లా), మాల్వాన్, వాస్కో, మోర్ముగావ్, కెనకోనా (దక్షిణ గోవా) వంటి తీర ప్రాంతాల వైపు సాగుతుంది.

శ్రీ పర్షోత్తం రూపాలా తన ప్రసంగంలో..ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన (పిఎంఎంఎస్‌వై) పథకం మరియు నీలి విప్లవం యొక్క ఇతర కార్యకలాపాల ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. మత్స్య ఉత్పత్తి మరియు ఉత్పాదకత (లోతట్టు మరియు సముద్ర రెండింటి కోసం) మరియు ఇన్‌ఫ్రా డెవలప్‌మెంట్, మార్కెటింగ్, ఎగుమతులు మరియు సంస్థాగత ఏర్పాట్లు మొదలైన వాటితో సహా దాని అనుబంధ కార్యకలాపాలపై దృష్టి సారించాలని ఆయన నొక్కి చెప్పారు. ఈ పథకాలపై అవగాహన కల్పించడంలో వాలంటీర్లకు సహకారం అందించాలని ఆయన అభ్యర్థించారు. తద్వారా లబ్ధిదారులు దాని ప్రయోజనాన్ని పొందవచ్చు. కరంజా (రాయ్‌గఢ్ జిల్లా)లో జరిగిన కార్యక్రమంలో సుమారు 6000 మంది మత్స్యకారులు, చేపల పెంపకందారులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

శ్రీ అభిలాక్ష్ లిఖి, ఐఏఎస్, ఓఎస్‌డి మాట్లాడుతూ భారత ప్రభుత్వం మత్స్య రంగానికి ఇస్తున్న ప్రాముఖ్యతను వివరించారు. మరియు మత్స్యశాఖకు ప్రత్యేక నిధులు కేటాయింపును వివరించారు. నీలి విప్లవం మరియు పిఎంఎంఎస్‌వై వంటి పథకాల కింద మహారాష్ట్రలో మంజూరైన ప్రాజెక్టుల గురించి ఆయన చర్చించారు.వీటిలో ఫిష్ హార్బర్ సెంటర్, ఫిష్ ల్యాండింగ్ సెంటర్ మొదలైనవాటికి రూ. 140 కోట్లు కేటాయింపు వంటివి ఉన్నాయి. సాగర్ పరిక్రమ కార్యక్రమానికి సహకరించిన కోస్ట్ గార్డ్‌కు మరియు మహారాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి హాజరైన మత్స్యకారులు, లబ్ధిదారులతో కేంద్ర మత్స్య, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలా మరియు ఇతర ప్రముఖులు సంభాషించారు. అనేక మంది లబ్ధిదారులు తమ అనుభవాలను కేంద్ర మత్స్య, పశుసంవర్ధక డ పాడిపరిశ్రమ శాఖ మంత్రి శ్రీ పర్షోత్తం రూపాలాతో పంచుకున్నారు మరియు వారి సమస్యలను హైలైట్ చేసారు. అలాగే మత్స్యకారులు మరియు మత్స్యకార సమాజ జీవితంలో పిఎంఎంఎస్‌వై పథకం అందించిన అద్భుతమైన సహకారాన్ని ప్రశంసించారు. అలాగే కెసిసి ప్రమోషన్ గురించి చర్చించారు. మహారాష్ట్రలోని కోస్టల్ జిల్లాలలో క్యాంపులు నిర్వహించామని, అక్కడ మత్స్యకారులు మరియు చేపల పెంపకందారులకు కెసిసి రిజిస్ట్రేషన్ డ దాని ప్రయోజనాల గురించి అవగాహన కల్పించామని ఉత్సాహంగా జోడించారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ మరియు క్యూఆర్ కోడ్ ఆధార్ కార్డ్/ఇ-శ్రమ్ కార్డ్ ఉన్న మత్స్యకారులు, చేపల పెంపకందారులు మరియు ఇతర వాటాదారుల వంటి లబ్ధిదారులను ఆయన సత్కరించారు. వివిధ లబ్ధిదారుల జాబితా క్రింది విధంగా ఉన్నాయి తి) మత్స్యకారుల సన్మానం (డా. సుయోగ్ చంద్రకాంత్ అహెర్, శ్రీమతి. అస్మితా వివేక్ పాటిల్, విఠల్ కొలేకర్, ప్రాజెక్ట్ మేనేజర్, శ్రమజీవి జంట సహాయ్ మండల్ సంచలిత్), తితి) మత్స్యకారుల (ఓంకార్) ప్రాణాలను కాపాడిన మత్స్యకారుల సన్మానం కాంతిలాల్ పద్గరే, రాజు పాటిల్), తితితి) ఆధార్ కార్డ్ హేమంత్ పరశురామ్ కోలి, హర్నద్ సఖారామ్ కోలి, శంకర్ నారాయణ్ సఖవా), తిల) ఈ-శ్రమ్ కార్డ్ లబ్ధిదారుల జాబితా (రుషిరాజ్ జనార్దన్ కోలి, వినాయక్ రామచంద్ర కోలి, రవీంద్ర ఖండూకోలి), ల) ఎఫ్ఐకెసిసి కార్డ్ జాబితా (రూపికా రాందాస్ నిషాందర్, గజానన్ రామకృష్ణ కోలి, ఉమేష్ గజానన్ కోలి, రామచంద్ర రామ కోలి, మనోజ్ జాను కోలి), లతి) మత్స్యకారుల పరిహార జాబితా (పీటర్ ఎనన్ గరీబా, ఫ్రాన్సిస్ పుల్ల్రిడు, జేమ్స్ మోజెస్ పాలేకర్, సఫ్రస్ పాస్కులక్రి, పి రాజేష్ మల్వాంకర్, పి. , జాన్సన్ సాండోమార్, అంటోన్ పాస్కులకాడి, వాసుదేవ్ పాండురంగ్ కోలి) ఉన్నారు.

సాగర్ పరిక్రమ భావనను పంచుకోవడం ద్వారా కేంద్ర మత్స్య, పశుసంవర్

అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తెలంగాణ : మంత్రి హరీశ్‌రావు

హైదరాబాద్, మే19: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వార్షిక రుణ లక్ష్యం రూ. 2,42,775 కోట్లుగా నిర్ధారించడం, గత సంవత్సరం లక్ష్యం రూ.2.14 లక్షల కోట్లు కాగా ఈ ఏడాది 13.42 శాతం ఎక్కువగా ఉండటం పట్ల రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఏడాది రుణ లక్ష్యంలో ప్రాధాన్యతా రంగం వాటా రూ. 1,85,326.68 కోట్లు కాగా ఇందులో అత్యధికంగా 60.85 శాతం అంటే రూ.1,12,762.59 కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించడం మంచి విషయం అన్నారు.

ఆర్థిక మంత్రి హరీష్ రావు అధ్యక్షతన శుక్రవారం స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ 37వ సమీక్ష సమావేశం టీ హబ్‌లో జరిగింది. ఈ సమీక్షలో వ్యవసాయ మంత్రి నిరంజన్ రెడ్డితో పాటు, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎస్ఎల్‌బీసీ కన్వీనర్ దేబశిష్ మిత్రా, అగ్రికల్చర్ స్పెషల్ కమిషనర్ హనుమంత్ కే, నాబార్డ్ సీజీఎం చింతల సుశీల, ఆర్‌బీఐ రీజినల్ డైరెక్టర్ నిఖిల, డీఎఫ్ఎస్ అదనపు కమిషనర్ తంగిరాల, అన్ని బ్యాంకుల ప్రతినిధులు, రైతు, చిన్న పరిశ్రమల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రణాళికల వల్ల దేశంలోనే తెలంగాణ అత్యంత వేగంగా అభివృద్ధి చెందిన రాష్ట్రంగా ఎదిగిందని అన్నారు. దేశ జీడీపీకి తెలంగాణ అందిస్తున్న వాటా 2014-15 లో 4.1 శాతం ఉంటే, 2022-23లో 4.8 శాతం పెరిగింది అన్నారు. రైతు బంధు, 24 గంటల ఉచిత విద్యుత్, మిషన్ కాకతీయ, కాళేశ్వరం సహా ఇతర సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం, వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రోత్సాహం, ఫిషరీస్, గొర్రెల పంపిణీ తదితర చొరవల వల్ల వ్యవసాయం, అనుబంధ రంగాలు గణనీయమైన వృద్ధి నమోదు చేసినట్లు చెప్పారు. 2014-15 లో GSVA 16.3 శాతం ఉంటే, 2022-23 కు 18.8 శాతం పెరిగింది అన్నారు. సాగు విస్తీర్ణం పెరగటం వల్ల, పంట ఉత్పత్తి పెరిగి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు అత్యధిక ధాన్యాన్ని సరఫరా చేస్తున్న రెండో రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందని చెప్పారు.

విద్య, వైద్యం, గృహ సంబంధ, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ ప్రభుత్వ ప్రాధాన్య రంగాలకు రుణాలు ఎక్కువగా ఇచ్చి, ప్రజల అభివృద్ధికి తోడ్పడాలన్నారు. డైరీ, ఫిషరీస్ సంబంధిత రుణ దరఖాస్తులు తిరస్కరించకుండా అర్హులకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. అవగాహన పెంచి, బ్యాంకర్స్‌తో సమన్వయం చేసుకుంటూ లబ్ధిదారుల సంఖ్య పెరిగేలా చూడాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. వరంగల్ జిల్లా తరహాలో అన్ని జిల్లాల్లో రుణ దరఖాస్తులు పెరిగేలా చూడాలన్నారు. రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్‌మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందిన అందరికీ రుణాలు ఇవ్వాలని కోరారు.

రైతు బంధు, రైతు బీమా వంటి పథకాల డబ్బును బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు అందిస్తున్నామని దేశంలోనే ఇంత పెద్ద మొత్తంలో నగదు బదిలీ మరెక్కడా లేదన్నారు. పేద ప్రజలు, వివిధ వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం వారికి ఆర్థిక చేయూత అందిస్తున్నదని, రైతు బంధు, పంట డబ్బులు, ఆసరా పింఛన్లు డబ్బును ఎక్కడా అపవద్దని అన్నారు.

డిపాజిట్ల విషయంలో తెలంగాణ ఉత్తమ స్థానంలో ఉందని, ఇదే సమయంలో బ్రాంచుల సంఖ్య కూడా పెంచాలని మంత్రి కోరారు. మారుమూల గ్రామాల్లో బ్యాంక్ బ్రాంచులు మంజూరు అయినప్పటికీ, వివిధ కారణాల వల్ల పట్టణ ప్రాంతాలకు తరలించిన బ్రాంచులను వెంటనే మంజూరు అయిన గ్రామాల్లో ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్ర ఏర్పాటు తర్వాత తెలంగాణ గ్రామీణ ప్రాంతాలు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయని, కాబట్టి ప్రజల వ్యయ ప్రయాసలు తీర్చేలా ప్రజల వద్దకు బ్యాంక్ సేవలు తీసుకు వెళ్లాలని చెప్పారు. ఈ విషయంలో ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తోడ్పాటు అందిస్తుంది అన్నారు. ఎక్కడెక్కడ ఇలాంటి అవసరం ఉందో లీడ్ బ్యాంక్ మేనేజర్లు సమీక్షించి పూర్తి రిపోర్ట్ అందించాలన్నారు.

సీఎం కేసీఆర్ ఆలోచనతో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న ఆయిల్ ఫామ్ సాగుకు రుణాలు ఎక్కువగా ఇవ్వాలని, జాతీయ, రాష్ట్ర, రైతు సంక్షేమానికి ఇది దోహదపడుతుందన్నారు. వ్యాపార సానుకూల ప్రభుత్వ విధానాల వల్ల రాష్ట్రంలో పారిశ్రామిక రంగం గణనీయమైన వృద్ధి నమోదు చేసిందన్నారు. దీనివల్ల పెట్టుబడులు పెరగటంతో పాటు, ఉద్యోగ అవకాశాలు పెరిగాయన్నారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక టీఎస్ ఐపాస్ విధానం వల్ల జనవరి 2022-23 లో 2,518 కొత్త పరిశ్రమల ద్వారా 20,237 కోట్ల పెట్టుబడులు ఆకర్షించగా, 72,908 మందికి ఉద్యోగ అవకాశాలు కలిగినట్లు చెప్పారు.

రాష్ట్రంలో ఎంఎస్ఎంఈల ద్వారా పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కలుగుతున్నాయని, ఈ ఆర్థిక సంవత్సరంలో ఏర్పరుచుకున్న లక్ష్యం ప్రకారం రూ. 54,672 కోట్లు ఎంఎస్ఎమ్ఈ పరిశ్రమలకు రుణాల మంజూరు చేయాలని ఆదేశించారు. చిరు వ్యాపారులకు రుణాలు అందించి బ్యాంకులు వారికి అండగా నిలవాలి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ వర్గాల ప్రజల అభివృద్ధి కోసం 60-90 శాతం దాకా సబ్సిడీలు అందిస్తున్నట్లు చెప్పారు.

మహిళా సాధికారతకు గాను మహిళలకు, స్వయం సహాయక బృందాలకు లక్ష్యాల మేరకు రుణాలు అందించాలని సూచించారు. స్వయం సహాయక బృందాలు సకాలంలో, పూర్తిస్థాయిలో వడ్డీలు చెల్లిస్తూ ఆదర్శంగా ఉన్నాయన్నారు. అయితే కొన్ని బ్యాంకులు మాత్రం అధికంగా వడ్డీ వసూలు చేస్తున్నాయన్నట్లు తాము గుర్తించి, ఆయా డబ్బును తిరిగి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. ఆర్బీఐ నిబంధనల ప్రకారం, రూ. 3లక్షల లోపు రుణాలకు 7శాతం, రూ. 3లక్షల నుంచి రూ.5లక్షలకు వరకు 10శాతం వడ్డీ రేటు అమలు చేయాలని సూచించారు. అన్ని బ్యాంకులు తక్షణం ఆర్‌బీఐ నిబంధనలు అనుసరించాలని, ఈ మేరకు సాఫ్ట్వేర్ చెక్ చేసుకోవాలని లీడ్ బ్యాంక్ మేనేజర్లకు ఆదేశించారు. గృహ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు రుణాలు ఇవ్వాలన్నారు.

రాష్ట్రంలోని 100 శాతం జిల్లాలు డిజిటల్ డిస్ట్రిక్స్ గా గుర్తింపు పొందడం గొప్ప విషయమని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకర్లను అభినందించారు. నాబార్డ్ లింక్ కార్యక్రమాల గురించి గ్రామస్థాయిలో ప్రచారం కల్పించాలన్నారు, రైతులకు ప్రయోజనం కలిగేలా చూడాలన్నారు. కార్పొరేట్లకు 16 లక్షల దాకా రుణాలు వన్ టైం సెటిల్మెంట్ చేశారని, పేద ప్రజలు, రైతులు, చిన్న వ్యాపారుల విషయంలో వారికి మేలు చేసే విధంగా ఆలోచించాలన్నారు. తద్వారా ఎన్‌పీఏ తగ్గే అవకాశం ఉంటుంది అన్నారు.

తొలిసారి రూ.లక్ష కోట్ల మార్కు దాటిన రక్షణ రంగ ఉత్పత్తి విలువ

న్యూఢిల్లీ, మే19:రక్షణ మంత్రిత్వ శాఖ చేస్తున్న నిరంతర కృషి ఫలితంగా, 2022-23 ఆర్థిక సంవత్సరంలో రక్షణ రంగ ఉత్పత్తి విలువ మొదటిసారిగా రూ.లక్ష కోట్లు దాటింది. ప్రస్తుతం ఆ విలువ రూ.1,06,800 కోట్లుగా ఉంది. రక్షణ రంగంలోని ప్రైవేట్ సంస్థల నుంచి కూడా సమాచారం వచ్చాక ఈ విలువ మరింత పెరుగుతుంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రక్షణ ఉత్పత్తి విలువ, 2021-22 ఆర్థిక సంవత్సరం లోని రూ.95,000 కోట్లతో పోలిస్తే 12 శాతం పైగా పెరిగింది.

రక్షణ రంగంలోని సంస్థలు, సంఘాలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించడానికి దేశంలో రక్షణ ఉత్పత్తిని ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం నిరంతరంగా శ్రమిస్తోంది. ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థలను సరఫరా గొలుసులోకి తీసుకురావడం సహా 'సులభతర వ్యాపారం' లక్ష్యాన్ని సాధించడానికి అనేక సంస్కరణలు తీసుకొచ్చింది.

ఈ విధానాల కారణంగా ఎంఎస్ఎంఈలు, అంకుర సంస్థలు సహా అనేక సంస్థలు రక్షణ రంగ ఉత్పత్తుల రూపకల్పన, అభివృద్ధి, తయారీ కోసం ముందుకు వస్తున్నాయి. గత 7-8 సంవత్సరాల్లో రక్షణ రంగ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన అనుమతుల సంఖ్య దాదాపు 200 శాతం పెరిగింది. ఈ చర్యలు దేశంలోని రక్షణ రంగ పారిశ్రామిక ఉత్పాదక వ్యవస్థకు ప్రోత్సాహాన్ని అందించాయి, గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టించాయి.

బట్టాపూర్ అక్రమ క్వారీలో ఈటీఎస్ సర్వే చేపట్టాలి : బీజేపీ నేత మల్లికార్జున్ రెడ్డి

నిజామాబాద్, మే19: ఏర్గట్ల మండలం బట్టాపూర్ గ్రామంలో గత ఏడేళ్లుగా పర్యావరణ అనుమతులు లేకుండా నడుస్తున్న క్వారీలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని, దీనిపై విచారణ జరిపి వెంటనే ఈటీఎస్ (ఎలక్ట్రానిక్ టోటల్ స్టేషన్) సర్వే నిర్వహించి నిజాలు నిగ్గుతేల్చాలని బాల్కొండ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ నాయకులు మల్లికార్జున్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతును కోరారు. శుక్రవారం నిజాంబాద్ నగరంలోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి బీజేపీ నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి బట్టాపూర్ అక్రమ క్వారీలో ఈటీఎస్ సర్వే చేపట్టాలనీ కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ? ఈ క్వారీ లీజుకు తీసుకున్న జియో స్టోన్ ఇండస్ట్రీస్ 10,000 క్యూబిక్ మీటర్లకు అనుమతులు తీసుకొని ఇప్పటికీ 12 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా తరలించారని, ఇందుకు పర్యావరణ అనుమతులు సైతం లేకపోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. నవంబర్ 2021 వరకు క్రషర్ నడుపుటకు అనుమతులు కూడా లేవని, ఈ క్వారీ స్కాంలో రాజకీయ నాయకుల హస్తం ఉందని ఆయన ఆరోపించారు.

క్వారీ నుండి క్రషర్ కి, క్రషర్ నుండి బహిరంగ మార్కెట్ కి పెద్ద ఎత్తున సరుకు నడప డానికి రిజర్వ్ ఫారెస్ట్ లో బండ్లబాట ద్వారా నడపాల్సి ఉండగా నిబంధనలు బేఖాతరు చేస్తూ కంకర రోడ్డు వేసినారని పేర్కొన్నారు. సామాన్య ప్రజలు ఒక నెల కరెంట్ బిల్లులు కట్టకుండా ఉంటే అధికారులు కనెక్షన్ తీసేస్తున్నారని, క్వారీ మీద 50 లక్షల వరకు కరెంట్ బిల్లులు కట్టకుండా పెండింగ్లో ఉంటే అధికారులు ఏం చేస్తున్నారనీ ప్రశ్నించారు. ఆరు నెలల క్రితం తాను ఇచ్చిన ఫిర్యాదు అనంతరం 50 లక్షల రూపాయలు కరెంట్ బిల్లులు కట్టడం జరిగిందన్నారు. అనుమతులు తీసుకున్న పదివేల క్యూబిక్ మీటర్లకు బదులుగా, సుమారు 12 లక్షల క్యూబిక్ మీటర్లకు పైగా కంకర తరలించినట్లు పక్కా సమాచారం మాకుందని తెలిపారు. దీనిమీద ఆరు నెలల క్రితం హైదరాబాద్ లోని గనుల శాఖ డైరెక్టర్ కి ఫిర్యాదు చేశామని, ఈటీఎస్ సర్వే నిర్వహించాలని అసిస్టెంట్ డైరెక్టర్ నిజామాబాద్ కి ఆదేశాలు ఇస్తే, సర్వే చేయుటకు డబ్బులు జమ చేయాలని సంబంధిత లీజు సంస్థకి అధికారులు లేఖల ద్వారా తెలిపినా, తమ బాగోతం బయటపడుతుందని ఇప్పటికీ జమ చేయలేద న్నారు. సర్వే చేస్తే అసలు విషయాలు బయటపడ తాయని సుప్రీం కోర్ట్ గైడ్ లైన్స్ ప్రకారం కనీసం 200 కోట్లకు పైగా జరిమానా పడే అవకాశం ఉందని, దీనిలో నుండి సింహభాగం జిల్లాకి అందుతుందని దీనివల్ల ఈ ప్రాంతం కాస్తయినా బాగుపడే అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి ఇకనైనా సర్వే నిర్వహించి వాస్తవ విషయాలను వెలికి తీయాలని, లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామ న్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు నారాయణరెడ్డి, మహిపాల్, సంజీవ్ మరియు పెద్ద ఎత్తున బట్టాపూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి విశ్వబ్రాహ్మణుల క్షీరాభిషేకం

హైదరాబాద్, మే19: తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాతనే కులవృత్తులు చేసుకునే వారికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం లభిస్తుందని పలువురు విశ్వబ్రాహ్మణ నేతలు అన్నారు. ఇంతకు ముందు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా బీసీల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేస్తున్నారని కొనియాడారు.

కులవృత్తుల వారికి రూ. లక్ష ఆర్థిక సహాయం అందించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కీలకమైన నిర్ణయానికి విశ్వబ్రాహ్మణులు ధన్యవాదాలు తెలిపారు. ఉప్పల్ భగాయత్‌లోని విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనం ప్రాంగణంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి విశ్వబ్రాహ్మణ కులస్తులు పాలాభిషేకం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో మాజీ స్పీకర్, శాసనమండలి సభ్యులు సిరికొండ మధుసూదనాచారి మాట్లాడుతూ.. విశ్వబ్రాహ్మణుల సమస్యలు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తెలుసన్నారు. భవిష్యత్తులో కూడా వీరి అభివృద్ధికి మరింత చేయూత లభిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు.

తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్ మాట్లాడుతూ.. కులవృత్తులు చేసుకునేవారి జీవన ప్రమాణాలు పెంచేందుకు ముఖ్యమంత్రి దూరదృష్టితో రూ. లక్ష ఆర్థిక సహాయం పథకాన్ని పెట్టారన్నారు. రాష్ట్ర అవతరణ తర్వాత చేనేత కార్మికులు, విశ్వబ్రాహ్మణ కులస్తుల ఆత్మహత్యలు కనుమరుగ య్యాయన్నారు. కులవృత్తులు చేసుకునేవారికి ఆర్థికసహాయం చేసి ఆదుకుంటున్న కేసీఆర్‌కు జూలూరు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సభలో విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు లాల్ కోట వెంకటాచారి, కార్యదర్శి బొడ్డుపల్లి సుదర్శన్, ఉపాధ్యక్షులు వేములవాడ మదన్ మోహన్, కుందారం గణేష్, వడ్ల హనుమాన్లు, మహిళా అధ్యక్షురాలు లక్ష్మీ రామాచారి తదితరులతో పాటు పలు విశ్వబ్రాహ్మణ సంఘాల నేతలు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలి

-అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

కరీంనగర్, మే19: (నేటినిజం ప్రతినిధి): కరీంనగర్, మే 20: విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలనిఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక ఆల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో గత 21 రోజులుగా నిర్వహించబడుతున్న వేసవి శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రంగాలలో అవగాహన ఉండాలని, ప్రత్యేకంగా క్రీడా, సాంస్కృతిక రంగంలో పట్టు ఉన్నట్లైతే ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చని అన్నారు. కార్యకళాపాలను ఎటువంటి ఆటంకం లేకుండా కొనసాగించవచ్చని అభిప్రాయపడ్డారు. చాలా మంది విద్యార్థులకు సరైన అవగాహన లేకపోవడం వల్ల విలువైన వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోలేకపోతున్నారని, సరైన పర్యవేక్షణ లోపంతో వెనుకబడుతున్నారని చెప్పారు. భావాలను వ్యక్త పరచడంలో నైపుణ్యంతో ఉండాలని, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. విద్యార్థులకు వేసవి కాలంలో సమయం వృధా కాకుండా, వారికి ఇష్టమైన రంగంలో నైపుణ్యం వచ్చే విధంగా శిక్షణను నిపుణులైన, అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులచే స్ఫూర్తిదాయకంగా శిక్షణ ఇప్పించామని, తద్వారా ప్రత్యేకంగా వివిధ క్రీడల్లోని విషయాలను క్షుణ్ణంగ తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. సంభందిత అవగాహన పరీక్షలను నిర్వహించి వారికి గ్రేడింగ్ విధానాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ శిబిరంలో భాగంగా విద్యార్థులకు క్యారంప్, చెస్, టేబుల్ టెన్నిస్, క్రికెట్, హ్యాండ్బాల్, డ్యాన్స్ రంగాలలో దిగి విజయంగా శిక్షణ ఇప్పించామని చెప్పారు. 21 రోజులపాటు విద్యార్థులందరికి ప్రాథమిక విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాకుండా వాటిలో పట్టు వచ్చే విధంగా ప్రోత్సాహం అందించి పాఠశాలలో శిక్షణ ఇప్పించామని చెప్పారు.

21 రోజులుగా అద్భుతమైన శిక్షణ అందుకొని రాణించినందుకు విద్యార్థులందరికి ప్రశంస పత్రాలను అందజేయడం జరిగిందని అన్నారు.

విద్యార్థులు భవిష్యత్లో మరిన్ని విజయాలను నమోదుచేయాలని ఆకాంక్షించారు. ప్రత్యేకంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు హ్యాండ్ రైటింగ్ అంశాలను చక్కగా వ్రాసి జయకేతనం ఎగురవేశారని హర్షం వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరు ఏదో ఒక రంగంలో నిపుణులుగా ఉండడమే కాకుండా వివిధ ప్రాథమిక అంశాలల్లో కూడా చాలా అవగాహన పెంపొందించుకోవాలని వారు కోరారు.

విద్యార్థులు ప్రదర్శించిన నాట్యమయూరి అందాల విహారి, శంభో హర హర శంభో, వెల్లటూర్ సొగసులు పట్టణ అందాలు నృత్యాలు ఎంతగానో ఆకర్షించాయి.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మునిసిపల్ వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

మెదక్, మే19: (నేటినిజం ప్రతినిధి):మునిసిపల్ వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు ప్రణాళికాబద్ధంగా చేపట్టవలసినదిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మునిసిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని 18వ వార్డు గాంధీ నగర్ లో పారిశుధ్య కార్యక్రమాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా అంటు వ్యాధులు ప్రబలకుండా వర్షాకాలానికి ముందే నేటి నుండి 27 వరకు మునిసిపల్ ప్రాంతాలలో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టి షెడ్యూల్ ప్రకారం అన్ని వార్డులలో కార్యక్రమాలు చేపట్టవలసినదిగా మునిసిపల్ డైరెక్టర్ మార్గదర్శకాలు జారీచేశారని ఆమె తెలిపారు. ఆ మేరకు ప్రతి వార్డులో స్వచ్ఛత కోసం పారిశుధ్య కార్క్రమాలు చేపట్టుటకు కార్మికులకు దిశా నిర్దేశం చేయవలసినదిగా మునిసిపల్ కమిషనర్ కు సూచించారు. ప్రధానంగా మురికి నీరు సాఫీగా పారే విధంగా సైడ్ డ్రైన్స్ క్లిన్ చేసి చెత్తను తొలగించాలని, డైన్స్, రోడ్డు పక్కల ముళ్ల పొదలను తొలగించాలని, పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రపరచాలని, మాంసం దుకాణాల వద్ద వ్యర్థాలు తొలగించాలన్నారు. అదేవిధంగా అన్ని ఇండ్లలో తడి,పొడి చెత్తను సీకరించి సేగ్రిగేషన్ ,షెడ్లకు తరలించాలని, అంతర్గత రహదారులు, ప్రధాన రహదారులను, ప్రభుత్వ సంస్థలు, ప్రజోపయోగ సంస్థలను శుభ్రం చేయాలని, లోతట్టు ప్రదేశాలను గుర్తించి నీరు నిల్వ ఉండకుండా చూడాలని, శిథిలావస్థలో ఉన్న భవనాలు,నిర్మాణాలను గుర్తించి తొలగించి ఆ ప్రాంతాన్ని చదును చేయాలని సూచించారు. అలాగే పాడుబడిన బావులను, ,బోర్లను పూడ్చివేయాలని అన్నారు. దోమల కారణంగా ప్రజలు మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల బారిన పడకుండా అవగాహన కల్పిస్తూ ఫాగింగ్, సోడియం హైపో క్లోరైడ్ స్ప్రే చేయాలని, నీటి గుంటలలో ఆయిల్ బాల్స్ వేయాలని, తాగునీటి వనరులను క్లోరినేట్ చేయాలని ప్రతిమ సింగ్ సూచించారు. అనంతరం డంప్ యార్డ్ ను సందర్శించి పాత చెత్తను బయో మైనింగ్ ద్వారా పౌడర్ చేసి అవసరమైన ఫ్యాక్టరీలకు విక్రయించవలసినదిగా సూచించారు. తద్వారా డంప్ యార్డ్ ప్రాంతం శుభ్రమవుతుందని, అక్కడ పార్క్ ఏర్పాటు చేయడానికి అవకాశముంటుందని అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ చంద్ర పాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ మట్టి జగపతి, మునిసిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్, కౌన్సిలర్ సమియుద్దీన్, సాని టరీ ఇన్స్పెక్టర్ మహేష్, పాల్గొన్నారు.

ఫిషరీస్ చైర్మన్ పిట్టల రవీందర్ ముదిరాజ్‌కు అభినందనలు

- ముదిరాజ్ లను గుర్తించి రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ పదవి అప్పగించినందుకు ముఖ్యమంత్రి కెసిఆర్,జిల్లా మంత్రి అజయ్ కు కృతజ్ఞతలు

- విలేకరుల సమావేశంలో ముదిరాజ్ సంఘం పౌండర్లు కాశబోయిన అనంతరాములు ముదిరాజ్,డాక్టర్ పిట్టల నాగేశ్వరావు ముదిరాజ్

ఖమ్మం, మే19: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ గా నియమితులైన ముదిరాజ్ ల ముద్దుబిడ్డ పిట్టల రవీందర్ ముదిరాజ్ కు అభినందనలు తెలుపుతూ.. ముదిరాజ్ లను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ చైర్మన్ గా నియమించిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఉమ్మడి ఖమ్మం జిల్లా ముదిరాజ్ సంఘం ఫౌండర్లు కాశబోయిన అనంత రాములు, డాక్టర్ పిట్టల నాగేశ్వరరావులు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి, తెలంగాణ జేఏసీ కోఆర్డినేటర్ గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తూ.. తెలంగాణ సాగర మానవహారం నిర్వహించిన ఘనుడు, సకల జనుల సమ్మెలో కీలక పాత్ర పోషించి ఎన్నో పోలీస్ నిర్బంధాలను ఎదుర్కొని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తనదైన పాత్ర పోషించిన ముదిరాజ్ ల ముద్దుబిడ్డ పిట్టల రవీందర్ ముదిరాజ్ కు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ గా బాధ్యతలు అప్పగించి, ముదిరాజ్ లను తెలంగాణ పాలనలో భాగస్వామ్యం కల్పించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ముదిరాజ్ సంఘం తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.ఖమ్మం జిల్లా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా ముదిరాజ్ ఆడబిడ్డ దోరేపల్లి శ్వేతను నియమించినందుకు జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కు ఉమ్మడి ఖమ్మం జిల్లా ముదిరాజ్ సంఘం తరఫున కృతజ్ఞతలు ధన్యవాదాలుతెలియజేస్తున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ముదిరాజ్ సంఘం ఫౌండర్లు కాశబోయిన అనంతరాములు ముదిరాజ్, పిట్టల వెంకట నరసయ్య ముదిరాజ్, జిల్లా నాయకులు మామిడి వెంకటేశ్వర్లు ముదిరాజ్, బొమ్మ కంటి సైదులు ముదిరాజ్, వార వెంకటేశ్వర్లు ముదిరాజ్, పందుల ఉపేందర్ ముదిరాజ్, తడవబోయిన కృష్ణ ముదిరాజ్, పిట్టల శ్రీకాంత్ ముదిరాజ్, కాశబోయిన కోటేశ్వరావు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

విద్యార్థినీలు కుట్టుమిషన్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

-రుద్రవరం సర్పంచ్ ఊరడి రాంరెడ్డి

రాజన్న సిరిసిల్ల, మే19:(నేటినిజం ప్రతినిధి): , వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో కమ్యూనిటీ హాల్ లో 14-18 ఏళ్ళ లోపు బాలికలకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం సర్పంచ్ ఊరడి రాంరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్ నేర్చుకునే విద్యార్థినులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీటీసీ గాలిపెల్లి సువర్ణ స్వామి, వార్డ్ సభ్యులు బెజుగం మహేష్, తునికి కనుకరాజు, కట్ట లావణ్య తిరుపతి, నడిగొట్ల స్వప్న హరికృష్ణ, బీఆరెస్ మండల పార్టీ అధ్యక్షులు ఊరడి ప్రవీణ్, ఊరడి రాజిరెడ్డి (మెడికల్) గుండెల్లి రాజు, సంతపురి మహేందర్ రెడ్డి, ఐసీడీఎస్ సూపర్ వైసర్ నిర్మలాదేవి, అంగన్వాడీ టీచర్ విజయ తదితరులు పాల్గొన్నారు.

పూనమ్ మృతిత

నకిలీ విత్తనాలు అమ్మేవారి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, మే19:(నేటినిజం ప్రతినిధి): నేటి మన దేశమ్ ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ తో కలసి జిల్లాలో నకిలీ విత్తనాలను అరికట్టడానికి తీసుకోవలసిన చర్యలపై ఎస్పీ అఖిల్ మహాజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూవానాకాలం సాగు ప్రారంభమవుతున్న వేళను దృష్టిలో వుంచుకోని రైతన్న నకిలీ విత్తనాల బారీన పడకుండా ముందస్తు చర్యలకై జిల్లా పోలీసులు సిద్ధంగా ఉన్నారని అన్నారు.

నకిలీ విత్తనాల సరఫరా, ఉత్పత్తి, అమ్మకాలు అరికట్టడానికి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ప్రత్యేక స్పెషల్ టాస్క్ఫోర్స్ ఏర్పాటు చేసి వ్యవసాయ శాఖ అదికారులతో కలసి ఎప్పటికప్పుడు తనిఖీలు, అవగాహన సదస్సులు నిర్వహింస్తామన్నారు.

జిల్లా పరిధిలో ఎవరైన వ్యాపారస్థులు, సంస్థలు, వ్యక్తులు నకిలీ విత్తనాలను విక్రయిస్తున్నట్లుగా సమాచారం అందితే తక్షణమే స్పెషల్ బ్రాంచ్ సిఐ కరుణాకర్ ఫోన్ నెంబర్ 87126 56411కి లేదా డయల్ 100,స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా వుంచబడటంతో పాటు కీలక సమచారం అందించిన వ్యక్తులకు పారితోషకాలను అందించడం జరుగుతుందని ఎస్పి తెలిపారు.

గతంలో నకిలీ విత్తనాల కేసుల్లో సంబంధం ఉన్నవారిపై నిఘా ఉంచాలిని, మళ్ళీ వాళ్ళు ఆదేతరహాలో అమ్మిన,జిల్లాలో ఎవరైనా నకిలీ విత్తనాలు సరఫరా, అమ్మకాలు జరిపితే వారిపై క్రిమనల్ కేసులు నమోదు చేయడంతో పాటు పిడి యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రైతులు విత్తనాలను వ్యవసాయ శాఖ నిర్దేశించిన దుకాణాల్లో మాత్రమే ఖరీదు చేయడం మంచిదని, నకిలీ విత్తనాలు, పురుగుల మందులు అమ్మే వారి పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ కోరారు.జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్ మాట్లాడుతూ

రైతులు నకిలీ విత్తనాలను కొని మోసపోకుండా విత్తనాలు కొనేటప్పుడు జాగ్రత్తగా ఉండి, ఒకటికి రెండు సార్లు సరిచూసుకొని కంపెనీ ధృవీకరించబడిన విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. పత్తి సాగు చేయాలనుకునే రైతులు సర్టిఫైడ్ కంపెనీ సీడ్ ఆర్గనైజర్ వద్దనే విత్తనాలు తీసుకోవాలని, వాటిని రైతులు కొనుగోలు చేసినప్పుడు ఆర్గనైజర్ నుండి రశీదు పొందాలని అన్నారు. అలాగే తీసుకున్న ప్యాకెట్ కవర్స్ ను పంట పూర్తి అయ్యేవరకు రైతులు తమ దగ్గరే ఉంచుకున్నట్లైతే ఆయా విత్తనాలను సాగు చేయడం వల్ల రైతు నష్టాలు పొందినట్లైతే సంబంధిత ఆర్గనైజర్ ను, కంపెనీని, బాధ్యులను చేయుటకు రైతు తీసుకున్న రశీదు, ప్యాకెట్ కవర్లు ఒక ఆధారంగా ఉపయోగపడుతాయని పేర్కొన్నారు.

అట్టి ఆర్గనైజర్, కంపెనీపై కఠిన చర్యలు తీసుకొనుటకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు విశ్వప్రసాద్, నాగేంద్రచారి, రవికుమార్, సిఐలు, ఎస్ఐలుజ్ మండల స్తాయి వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి

-పెండింగ్ కేసులను తక్షణమే పరిష్కరించాలి

-కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు

కరీంనగర్, మే19: (నేటినిజం ప్రతినిధి): ఫిర్యాదులపై తక్షణమే స్పందిస్తూ పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు అన్నారు. సంతృప్తికరమైన సేవలందించడం ద్వారా పోలీస్ శాఖ ప్రతిష్ట పెంపొందుతుందని పేర్కొన్నారు.శుక్రవారం నాడు కమిషనరేట్ కేంద్రంలో నేరసమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ పోలీస్ కమిషనర్ ఎల్ సుబ్బరాయుడు మాట్లాడుతూ ఛార్జిషీట్లు దాఖలు చేసిన కేసుల్లో వెంటనే సిసి నెంబర్లను తీసుకోవాలన్నారు. నిందితులు పరారీలో ఉండటం వల్లనే పెండింగ్ కేసులు పరిష్కారం కాలేకపోతున్నాయని తెలిపారు. పరారీలో ఉన్న నిందితులను పట్టుకుని పెండింగ్ కేసులను పరిష్కరించేందుకు వారెంట్లను వేగవంతంగా అమలు చేయాలని చెప్పారు. పెండింగ్ కేసుల పరిష్కారం కోసం సమీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రతినెలా కేసుల పరిష్కారం సంఖ్యను పొంపొందించాలని తెలిపారు. సాంకేతిక కారణాలతో పనిచేయని సిసి కెమెరాలను వెంటనే మరమ్మతులు చేయించాలని చెప్పారు. కొన్నిప్రాంతాల్లో సిసి కెమెరాలు పనిచేయకపోవడం వల్ల కేసుల ఛేదనలో ఆలస్యం జరుగుతోందని తెలిపారు. నేరాల నియంత్రణ, ఛేదనలో సిసి కెమెరాల పాత్రను గుర్తించాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలోని వివిధ విభాగాల పనితీరును ప్రతిరోజు సమీక్షించాలని చెప్పారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. లోక్ అదాలత్ లో రాజీపద్ధతి ద్వారా ఎక్కువ కేసులు పరిష్కారం అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలీసు అధికారులు గ్రామ సందర్శనలు చేస్తూ సమస్యలను తెలుసుకోవడంతోపాటు అల్లర్లు సృష్టించే వారి కదలికలపై దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల కార్యక్రమాల్లో ప్రజల రక్షణ, భద్రతల కోసం పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు ఎస్ శ్రీనివాస్ (శాంతిభద్రతలు) జి చంద్రమోహన్ (పరిపాలన), యం భీంరావు(సిఏఆర్), ఏసిపిలు తుల శ్రీనివాసరావు, కరుణాకర్ రావు, విజయ్ కుమార్, సి ప్రతాప్, మదన్ లాల్, వెంకటరెడ్డి, సత్యనారాయణ, కాశయ్య, శ్రీనివాస్, ఎస్ బిఐ-2 సంతోష్ కుమార్ లతోపాటుగా పలువురు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

రేపు ఖమ్మంలో పొంగులేటి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం

ఖమ్మం, మే19: (నేటినిజం ప్రతినిధి): ఖమ్మం నియోజకవర్గ స్థాయి పొంగులేటి శీనన్న అభిమానుల ఆత్మీయ సమ్మేళనం ఈనెల 21న ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించనున్నట్లు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వైరారోడ్డులోని ఎస్ఆర్ గార్డెన్స్ వెనుక గల ఖాళీ స్థలంలో జరిగే ఈ సమ్మేళనానికి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. కావున ఖమ్మం నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు, శీనన్న అభిమానులు వేలాదిగా తరలివచ్చి సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

నిశ్చితార్థం రోజున యువతిని కాల్చి చంపిన వ్యక్తి.. ఆపై ఆత్మహత్య

లక్నో: నిశ్చితార్థం రోజున యువతిని ఒక వ్యక్తి గన్‌తో కాల్చి చంపాడు (వనిణజీణవఎవనిబి టజీఎ ఎబీతీటవతీ). ఆ తర్వాత అతడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉత్తరప్రదేశ్‌లోని హాపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. దాసోతి గ్రామానికి చెందిన 24 ఏళ్ల సోనూ ప్రజావతి డైరీ షాపులో పని చేస్తున్నాడు. మరో ప్రాంతానికి చెందిన 22 ఏళ్ల నీతూను ప్రేమించాడు. అయితే అతడి ప్రేమను ఆమె నిరాకరించింది. దీంతో ఆమెపై సోనూ కక్ష పెంచుకున్నాడు. ఇటీవల నీతూకు ఒక వ్యక్తితో పెళ్లి సంబంధం కుదిరింది. దీంతో మంగళవారం నిశ్చితార్థం జరుగనుండగా, ఆమె కుటుంబ సభ్యులు ఆ హడావుడిలో ఉన్నారు. ఈ సందర్భంగా నీతూ ఇంట్లోకి సోనూ చొరబడ్డాడు. వెంట తెచ్చిన గన్‌తో ఆమె తలపై కాల్పులు జరిపి హత్య చేశాడు. అనంతరం అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించాడు.

కాగా, తుపాకీ కాల్పుల శబ్దం విన్న నీతూ కుటుంబ సభ్యులు అప్రమత్తమయ్యారు. పారిపోతున్న సోనూను పట్టుకునేందుకు ప్రయత్నించారు. అయితే అతడు తప్పించుకునేందుకు పొరుగున ఉన్న బిల్డింగ్‌లోకి జంప్ చేశాడు. ఒక గదిలోకి వెళ్లి లోపలి నుంచి గడి పెట్టుకున్నాడు. ఆ తర్వాత గదిలోని సీలింగ్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74,Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.
'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.